


నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025 వరంగల్ అక్షరోద్యమం

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

గురువారం 19-02-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 276 రూ॥ 6.00


## సీఎం రేవంత్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు

## జారీ చేసిన జీవో అమలుకు ఎమ్మెల్యేలు చొరవ తీసుకోండి

ఎక్స్‌క్లూజివ్ నేటిధాత్రి exclusive



### జీవితాంతం ఆ బాధితులు కాంగ్రెస్ పార్టీకి రుణపడి వుంటారు చూసుకోండి




## "నేటిధాత్రి" వార్తకు సిపిఐ ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు స్పందించారు

### కూనమనేనికి ఉన్న బాధ్యత మిగతా ఎమ్మెల్యేలకు లేదా!



# ఎమ్మెల్యేలకు చిట్ బాధితుల గోడు పట్టదా!





చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888



- వరంగల్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కొంత చొరవ తీసుకున్నారు.
- నేటిధాత్రి వార్తకు సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు స్పందించారు.
- కొత్తగూడెం లో ఉన్న చిట్ ఫండ్ బాధితుల పక్షాన నిలిచారు.
- ప్రభుత్వానికి ఉత్తరం రాశారు.. తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.





- కొంత మంది ఎమ్మెల్యేలు చొరవ తీసుకున్నారు.
- హరీష్ రావు బాధితుల పక్షాన నిలిచి సొమ్ములిప్పించారు.
- చిట్ బాధితుల ముందు కంపెనీల యాజమాన్యాలను నిలబెట్టారు.
- బాధితులకు దగ్గరుండి న్యాయం జరిపించారు.

- కళ్ళముందు కష్టాలు పడుతున్న బాధితులు కనిపించడం లేదా!
- ఎమ్మెల్యేల చుట్టూ బాధితులు తిరుగుతున్నా ఎమ్మెల్యేలకు తీరిక లేదా?
- బాధితులకు న్యాయం చేయాలన్న ఉద్దేశ్యం లేదా?
- ముగ్గురు ఎమ్మెల్యేలు తీసుకున్న చొరవ మిగతా ఎమ్మెల్యే లు తీసుకోరా.
- చిట్టీలు కట్టి చితికి పోయారు!
- చిట్ కంపెనీలు బాధితులకు చితి పెర్చుతున్నారు!
- కార్యాలయాల ముందు నిప్పంటిచుకుంటున్న కనికరించడం లేదు.





- చిట్టీలు కట్టిన పాపానికి నరకం చూస్తున్నారు.
- చిట్ కంపెనీలను నమ్మి వేలాది మంది మోసపోయారు.
- నిండా మునిగి దినదిన గండంగా బతుకుతున్నారు.
- చిట్ కంపెనీల యజమానులు విలాసంగా బతుకుతున్నారు.
- విదేశాలు తిరుగుతూ విలసాలు చేస్తున్నారు.
- కంపెనీలు మూసి కోట్లతో పారిపోయారు.
- పొరుగు రాష్ట్రాలలో ఆస్తులు సంపాదించుకున్నారు.
- జనం సొమ్ముతో బంగళాలు కట్టుకున్నారు.
- జనం సొమ్ము దిగమింగి దివాళా తీశామంటున్నారు.
- ప్రజల సొమ్ముతో జల్సా జీవితాలు గడుపుతున్నారు.
- బాధితులు గోసపడుతున్నా పట్టించుకునే వారు లేరు.
- చిట్ కంపెనీల బాధితులు తెలంగాణా మొత్తం వున్నారు.
- అన్ని జిల్లాలలో కలిసి లక్షలాది మంది బాధితులున్నారు.
- మిగతా ఎం ఎల్ ఏ లకు బాధితులు కనిపించడం లేదా.

- బాధితుల గోడు ఆ ఎమ్మెల్యే లకు పట్టదా!
- నేటిధాత్రి వరుస కథనాలు రాస్తున్న ఎమ్మెల్యే లు కదలరా.
- ఎమ్మెల్యే కూనం నేనికి వున్న బాధ్యత మిగతా ఎమ్మెల్యే లకు లేదా!
- లక్షలాది మంది చిట్ బాధితులు రోడ్డు మీద పడ్డ కనిపించడం లేదా.
- ఎమ్మెల్యే లకు బాధితుల బాధలు పట్టవా!
- ప్రభుత్వం చిట్ బాధితుల కోసం జీ వో జారీ చేసిన విషయమైనా ఎమ్మెల్యే లకు తెలుసా?
- బోర్డులు తిప్పేసిన కంపెనీల ఆస్తులు జప్తు చేసైనా బాధితులకు న్యాయం చేయాలి.
- ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చడం కాంగ్రెస్ ఎమ్మెల్యేల బాధ్యత కాదా!
- చిట్ కంపెనీల మీద సిట్ వేసి దర్యాప్తు చేయించండి.
- దశాబ్ద కాలంగా జరగని న్యాయం ప్రజా ప్రభుత్వం చేసి చూపించండి.

హైదరాబాద్, నేటిధాత్రి:
చిట్ కంపనీల మోసాలు, బాదితులు పడుతున్న కష్టాలు, చిట్టి కట్టిన పాపానికి చితికిపోతున్న జీవితాలు తెలంగాణలో ఎమ్మెల్యేలకు కనిపించడం లేదా? బాధితులు ఎమ్మెల్యేల వద్దకు వచ్చి గోడు వెళ్లబోసుకుంటున్నా కనికరించాలనిపించడ లేదా? వారికి న్యాయం

12 లో




# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం





గురువారం 19-02-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 276 రూ॥ 6.00




# రేవంత్ సహా కాంగ్రెస్ మంత్రులకు ఢిల్లీ పిలుపు






## నేడు ఏఐసీసీ ఆద్వర్యంలో సమావేశం

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి





# రేవంత్ పట్ల అధిష్టానం పూర్తి సానుకూలత

- సీనియర్ మంత్రుల్లో కొందరి పోర్ట్‌పోలియోలు మారే ఛాన్స్
- కొత్త మంత్రివర్గంలో లంబాడా, ముస్లిం వర్గాలకు ప్రాధాన్యత
- మంత్రిపదవి రేసులో వెటరన్ నటి విజయశాంతి
- బీసీ మహిళగా ఆమెకు ప్రాధాన్యం దక్కే అవకాశం
- పార్టీ విధేయుల ఫిర్యాదుల పరిశీలన
- కొందరికి ఉద్వాసన తప్పదు
- ఢిల్లీలో ఆశావహుల లాబీయింగ్
- మంత్రుల పనితీరుపై ఓ కన్నేసిన అధిష్టానం




- కోల్ బ్లాక్, మేడారం జాతర టెండర్ల వివాదంపై ప్రశ్నించే అవకాశం
- రిపోర్టుల తయారీలో మంత్రులు బిజీ

హైదరాబాద్, నేటిధాత్రి:

పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అప్రతిహత విజయం సాధించిన నేపథ్యంలో, అధిష్టానంముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పట్ల అత్యంత సానుకూలతతో వున్నది. బీఆర్ఎస్, బీజేపీలను సమర్థ వంతంగా ఎదుర్కొని, అద్భుత వ్యూహాలతో పార్టీని విజయపథంలో నడిపించిన నేతగా రేవంత్ హైకమాండ్ దృష్టిలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నారు. ఆయన సమర్థ నాయకత్వాన్ని ఇతరరాష్ట్రాల నాయకులకు రోల్‌మోడల్‌గా అధిష్టానం పరిగణిస్తోంది. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలు ముఖ్యమంత్రి రేవంత్‌ను ప్రశంసించారు. 90కి పైగా మున్సిపాలిటీలు కాంగ్రెస్ కైవసం కావడమంటే రేవంత్ అమలు చేస్తున్న ప్రజా ప్రాధాన్య కార్యక్రమాలు, ఆరు గ్యారంటీల అమలే ప్రధాన కారణమని కేంద్ర నాయకత్వం భావిస్తోంది. ఈ వరుస విజయాలతో రేవంత్ తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకున్నారు. ఇప్పుడిక పార్టీలో అసమ్మతి వాదుల ఫిర్యాదులను పరిశీలించినా, అధిష్టానం పెద్దగా వాటిని పట్టించుకోదనేది సుస్పష్టం. రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కూడా ఇదేమాదిరి విజయం సాధించాలని రేవంత్‌ను అధిష్టానం కోరినట్టు తెలు స్తోంది. ఇక 2034 వరకు తన ముఖ్యమంత్రి పదవికి ఢోకాలేదన్న ధీమాతో రేవంత్ వున్నారు.

ఇదిలావుండగా మున్సిపల్ ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి సహా ఇతర మంత్రులకు ఢిల్లీనుంచి పిలుపు వచ్చింది. వీరితో కాంగ్రెస్ అధిష్టానం గురువారం సమావేశం కానుంది. ఇటీవలి కాలంలో చోటుచేసుకున్న వివాదాలు ముఖ్యంగా నైనీ కోల్ బ్లాక్ కుంభకోణం, మంత్రుల మధ్య విభేదాలున్నట్టు వస్తున్న వార్తల నేపథ్యంలో మొత్తం రేవంత్ మంత్రివర్గ సభ్యులను ఢిల్లీకి పిలిపించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ముఖ్యంగా కోల్ బ్లాక్ కుంభకోణం పార్టీ ప్రతిష్టను తీవ్రంగా దెబ్బతీసిందన్న అభిప్రాయం ఏఐసీసీ పెద్దల్లో నాటుకున్నట్టు తెలుస్తోంది. మేడారం జాతర టెండర్ల వివాదం కూడా పార్టీ ప్రతిష్ఠను మసకబార్చింది. ఈ రెండు అంశాలు ఈ సమావేశంలో కీలకం కానున్నాయి. అంతేకాదు ఎంతోకాలంగా పార్టీకి విధేయులుగా వుంటున్న తమను పక్కన పెట్టేశారని, కేవలం ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికే అన్నిరకాల ప్రాధా న్యతలిస్తున్నారని కొందరు ఎమ్మెల్యేలు ఎప్పటినుంచో పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేస్తున్నారు. ఇప్పటివరకు వీరి ఫిర్యాదులను కేంద్ర నాయకత్వం పట్టించుకోలేదు. ఇప్పుడు వీటిపై దృష్టి సారించే అవకాశముంది. దీనికితోడు మున్సిపల్ ఎన్నికల తర్వాత మంత్రివర్గ విస్తరణ వుంటుందన్న ఊహాగానాలు ఊపందుకున్న నేపథ్యం కూడా ఈ సమావేశం ప్రాధాన్యత సంతరించుకోవడానికి ప్రధాన కారణం. తెలంగాణ మంత్రివర్గంలో ప్రాంతీయ సమతుల్యత లేదన్న ఆరోపణలు నిజం. ఎందుకంటే కొన్ని జిల్లాలకు అత్యధిక ప్రాతినిధ్యం వుండగా మరికొన్ని జిల్లాలకు అసలు మంత్రివర్గంలో స్థానమే దక్కలేదు. ఉదాహరణకు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు 3, కరీంనగర్‌కు 3, నల్గొండజిల్లాకు 2, వ రంగల్ జిల్లాకు చెందిన ఇద్దరికి మంత్రివర్గంలో స్థానాలు లభించాయి. ఇక హైదరాబాద్, రంగా రెడ్డి, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలకు ప్రాతినిధ్యం లేదు. ఆదిలాబాద్ జిల్లా కు జి.వివేక్ వెంకటస్వామి (చెన్నూరు)కు మంత్రివర్గంలో ఇటీవల స్థానం కల్పించినా, ఈ జిల్లా లోని ఇతర ప్రాంతాలను పట్టించుకోలేదు. ఈ వ్యత్యాసాలను భర్తీ చేసేరీతిలో అధిష్టానం ఈ సమావేశంలో తగిన నిర్ణయాలు తీసుకునే అవకాశముంది. ఇదిలావుండగా ఏఐసీసీ వివిధ రాష్ట్రాల కాంగ్రెస్ నాయకులతో ఢిల్లీలో సమావేశాలు నిర్వహిస్తున్నది. ఇందులో భాగంగానే తెలంగాణకాంగ్రెస్ నేతలకు కూడా పిలుపు వచ్చిందన్నది పార్టీ వర్గాలు చెబుతున్న మాట. నిజానికి మం త్రుల పనితీరును అధిష్టానం ఎప్పటినుంచో నిశితంగా పరిశీలిస్తోంది. మున్సిపల్ ఎన్నికల్లో 90కి పైగా మున్సిపాలిటీల్లో పార్టీ గెలిచిన నేపథ్యంలో ఆయా మంత్రులు తమ శాఖలకు సంబంధించిన ప్రోగ్రెస్ రిపోర్టును, మున్సిపల్ ఎన్నికల్లో పనితీరుకు సంబంధించిన వివరాలను సమర్పించాలని అధిష్టానం నుంచి ఆదేశాలందాయి. ఈ నివేదికల ఆధారంగా ఎవరిని మంత్రివర్గంలో కొనసాగించాలి లేదా పోర్టుఫోలియో మార్చాలి లేదా పూర్తిగా తొలగించాలన్న నిర్ణయం తీసుకునే అవకాశముంది. ఈ పరిణామాల నేపథ్యంలో రేవంత్ బృందానికి అధిష్టానం పిలుపుతో ఒక్కసారి గా తెలంగాణ రాజకీయాలు వేడెక్కాయి. ఢిల్లీ పిలుపుతో మంత్రులు ఈ రెండేళ్ల కాలంలో తమ ఆధీనంలోని మంత్రి త్వశాఖల పురోగతిపై నివేదికలు సిద్ధం చేసుకుంటున్నారు. ముఖ్యంగా తమ పై వచ్చిన ఆరోపణలు, వివాదాలకు సమాధానాలు రూపొందించుకొని అధిష్టానానికి సమర్పించే అవకాశముంది. ఇదిలావుండగా సీనియర్ మంత్రులు ఒక్కొక్కరి వద్ద చాలా మంత్రిత్వశాఖలున్న నేపథ్యంలో మంత్రి పదవులకు ఆశావహులు ఎప్పటినుంచో పట్టువదలని విక్రమార్కుల మాదిరిగా ఢిల్లీ స్థాయి లో లాబీయింగ్ చేస్తున్నారు. పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తికావడం, లాబీయింగ్ వత్తిడి నేపథ్యంలో అధిష్టానం కేబినెట్ విస్తరణపై తక్షణం దృష్టి పెట్టనున్నది. ఇప్పటివరకు మంత్రుల పనితీరుపై దృష్టిపెట్టిన అధిష్టానం తనకు అందిన నివేదికల ఆధారంగా చర్యలు తీసుకునే అవకాశముండటంతో, మంత్రుల్లో టెన్షన్ నెలకొంది. ఈ నేపథ్యంలో మంత్రి వర్గంనుంచి తొలగించే అవకాశాలున్న వారిలో రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంక టరెడ్డి, రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, అటవీ పర్యావణ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎక్సైజ్& పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుల పేర్లు వినిపిస్తున్నాయి. రాజ్‌గోపాల్‌రెడ్డి బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరినప్పుడు మంత్రిపదవవి ఇస్తామని చెప్పిన హామీ ఇచ్చిన నేపథ్యంలో ఆయనకు మంత్రిపదవి ఇచ్చేందుకు వీలుగా సోదరుడు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని తప్పించవచ్చుని చెబుతున్నారు. ముఖ్యంగా ఇద్దరు సోదరులు మంత్రిపదవుల్లో వుండరాదన్న పార్టీ విధానం మేరకు ఈ చర్య వుంటుందంటున్నారు. ఇక పొన్నం ప్రభాకర్‌ను పార్టీసేవలకు వినియోగించుకోవాలన్న ఆలోచన వున్నట్టు తెలుస్తోంది. ముఖ్యంగా సామాజిక వర్గాల సమతుల్యతను పాటించేందుకు ఈ మార్పు చేసే అవకాశముంది. ఇక కొండాసురేఖ మొదట్నుంచీ పలు వివాదాలకు కారణమయ్యారు. ఆమె చేసిన వ్యాఖ్యలు పార్టీ ప్రతిష్టను దెబ్బతీసిందన్న అభిప్రాయం వ్య క్తమవడం, పనితీరు సంతృప్తికరంగా వుండకపోవడంతో ఆమె తొలగింపు తప్పదంటున్నారు. ఇక కొత్త వారికి అవకాశమిచ్చే ఉద్దేశంతో జూపల్లిని మంత్రిపదవినుంచి తొలగమని కోరవచ్చు. ముఖ్యంగా తక్కువ ప్రాతినిధ్యమున్న జిల్లాలకు అవకాశం కల్పించాలన్న ఉద్దేశమే ఇందుకు కారణం.ఏఐసీసీ ఈవిధంగా సర్జికల్ స్ట్రైక్ చేయడానికి ప్రధాన కారణం, మంత్రుల పనితీరును ఎప్పటికప్పుడు మూల్యాంకనం చేయడంతోపాటు, మున్సిపల్ ఎన్నికల్లో వారి సామర్థ్యాన్ని తెలుసుకోవ డం. ముఖ్యంగా నిజామాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్ జిల్లాలకు చెందిన మంత్రులు ఇప్పుడు తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటున్నారు. హైకమాండ్ ఇప్పుడు లంబాడా (ఎస్టీ), ముస్లిం వర్గాల వారిని మంత్రివర్గంలోకి తీసుకోవాలన్న ఆలోచనలో వుంది. వీరితో పాటు మంత్రివర్గంలో ప్రాతిని ధ్యం లభించని జిల్లాలకు ప్రాధాన్యతనివాలన్న ఉద్దేశం మరో కారణం. ఈ నేపథ్యంలో మంత్రుల మధ్య నెలకొన్న విభేదాలు, పార్టీ విధేయులు ఇచ్చిన ఫిర్యా దులకు సంబంధించిన నివేదికలను సమర్పించాలని పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఆదేశించినట్టు తెలుస్తోంది. శాఖలు మారే మంత్రుల్లో ముందుగా వినిపిస్తున్న పేరు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క.ఆయన్ను హోంశాఖకు బదిలీచేసే అవకాశముంది. ఇక మంత్రుల్లో అద్భుతమైన పనితీరు ప్రద ర్శిస్తున్నారని పేరు సంపాదించుకున్న దుద్దిళ్ల శ్రీధర్‌బాబును ఇప్పుడు నిర్వహిస్తున్న ఐటీ శాఖ నుంచి ప్రమోషన్‌పై ఆర్థిక శాఖ అప్పగించే అవకాశాలున్నాయి. ప్రభుత్వంలో వివాదరహితుడు, సమర్థుడుగా శ్రీధర్‌బాబుకు పేరుంది. ప్రస్తుతం నీటిపారుదల శాఖను చూస్తున్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని రెవెన్యూశాఖకు బదిలీచేయవచ్చు. ఇక రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రభుత్వానికే మూలస్తంభంగా వున్న నేపథ్యంలో ఆయన్ను ప్రస్తుత రెవెన్యూ శాఖ నుంచి నీటిపారుదల లేదా పౌరసరఫరాల శాఖకు బదిలీచేయవచ్చు. ఇక కోయ సామాజిక వర్గానికి చెందిన ధనసరిఅనసూయ (సీతక్క) మంచి పాపులారిటీ సంపాదించుకున్న నేపథ్యంలో ఆమె పదవికి ఎటువంటిఢోకా లేదు. ఎస్సీ వర్గానికి చెందిన సీనియర్ నాయకుడు, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మంత్రివర్గంలో కొనసాగే అవకాశాలే మెండు. మంత్రివర్గంలో అత్యంత సీనియర్ అయిన తుమ్మల నాగేశ్వరరావు పోర్ట్‌పోలియో మారవచ్చు. ఇక ఇటీవల మంత్రివర్గంలో చేర్చుకున్న జి.వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణకుమార్, వాకిటి శ్రీహరిల పదవులకు భయం లేదు.ఇక మంత్రిపదవుల ఆశావహుల్లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి (మునుగోడు), బి. మహేష్‌కుమార్ గౌడ్ (టీపీసీసీ ప్రెసిడెంట్), కె. మదన్‌మోహన్‌రావు (ఎల్లారెడ్డి), బాలూ నాయక్ (దేవరకొం డ), బీర్ల ఐలయ్య (ఆలేర్), ఆది శ్రీనివాస్ (వేములవాడ), అమర్ అలీఖాన్ (ఎమ్మెల్సీ), విజయ శాంతి (ఎమ్మెల్సీ) వున్నారు. ఇంకా పి. సుదర్శన్‌రెడ్డి (బోధన్), మల్‌రెడ్డి రంగారెడ్డి (ఇబ్రహీంప ట్నం), కె. ప్రేమ్‌సాగర్‌రావు (మంచిర్యాల్) కూడా వున్నారు. నిజానికి వెటరన్ సినీనటి విజయ శాంతిని 2025 జూన్‌లోనే మంత్రివర్గంలోకి తీసుకుంటారని బలమైన అంచనాలున్నప్పటికీ, కేవలం ఎమ్మెల్యేలు, సామాజిక వర్గానికి ప్రాధాన్యతనిచ్చిన నేపథ్యంలో ఆమె చివరి నిముషంలో అవ కాశం కోల్పోయారు. ఇది ఇప్పుడు ఆమెకు గొప్ప సావకాశంగా మారనున్నదనేది అంచనా. ముఖ్యంగా మహిళా నాయకురాలిగా ఆమెకు అవకాశం దక్కవచ్చు. పార్టీలో చేరినప్పుడు అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఆమెకు మంత్రివర్గంలో అవకాశం కల్పిస్తానని హామీ ఇచ్చినట్టు వార్తలు వచ్చా యి. కానీ ఈ హామీ ఇప్పటివరకు అమలు కాలేదు. ఆవిధంగా రెండు సార్లు ఛాన్స్ మిస్ అయి న నాయకురాలిగా, మంత్రిపదవి రేసులో ముందు వరుసలో నిలిచారు. ప్రస్తుతం ఆమెకు హైకమాండ్ ఆశీస్సులు పుష్కలంగా వున్నాయి. అదీకాకుండా బీసీ వర్గానికి చెందిన మహిళ కావడం ఆమెకు తిరుగులేని అర్హతగా మారింది. కాగా ఆశావహులు, మంత్రుల భవితవ్యాన్ని 19వ తేదీన జరిగే సమావేశంలో పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీలు తేల్చనున్నారు. మంత్రిపదవుల్లో కొనసాగేవారికి ఈసారి పాలనాపరంగా మరింత సమర్థవంతంగా పనిచేసేందుకు వీలుగా లక్ష్యాలు నిర్దేశించడం, ముఖ్యంగా విజన్-2047 సాధనకు వీలుగా తెలంగాణ రైజింగ్‌పై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించాలని ఆదేశించే అవకాశాలున్నాయి. 2027 నాటికి మూడు ట్రిలియన్ల ఎకానమీ లక్ష్యానికి అనుగుణంగా పాలన, అభివృద్ధి కార్యక్రమాలను మంత్రులు అ మలు చేయాల్సి వుంటుంది. ఏఐ ఇన్నోవేషన్ హబ్, నెక్స్‌ట్ జెన్ లైఫ్ సైన్స్ పాలసీ ప్రాజెక్టులనువిజయవంతం చేయడానికి మంత్రులు కృషిచేయాలని అధిష్టానం నిర్దేశించవచ్చు.



# నేటిధాత్రి
తెలుగు వార్త పత్రిక



గురువారం 19-02-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 21 సంచిక : 276 రూ॥ 6.00





# తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో..
# ప్రజాసేవే లక్ష్యం - ప్రజాభ్యుదయమే ధ్యేయం

**మన 'పంచాయితీ పరిపాలన' ఇక శోభాయమానం**
**50 గ్రామ పంచాయితీ కార్యాలయాల కోసం ఫర్నీచర్ పంపిణీ.**



జంగంపల్లి మరియు జనగామలో 102 ఇళ్ల నిర్మాణం, 10 మంచినీటి ప్లాంట్లు, కామారెడ్డిలో సరస్వతి విద్యా మందిర్ బ్లాక్ నిర్మాణం.





అక్షరాల 7 కోట్ల రూపాయలకు పైగా వెచ్చించి 'బీబీపేట'లో జిల్లా పరిషత్ పాఠశాల, రెడ్డిపేట మరియు చుక్కపూర్‌లలో ఇతర స్కూళ్ల భవనాలను నిర్మాణం.






**అక్షరాల 7 కోట్ల రూపాయలకు పైగా వెచ్చించి 'బీబీపేట'లో జిల్లా పరిషత్ పాఠశాల, రెడ్డిపేట మరియు చుక్కపూర్‌లలో ఇతర స్కూళ్ల భవనాలను నిర్మాణం.**







జంగంపల్లి మరియు జనగామలో 102 ఇళ్ల నిర్మాణం, 10 మంచినీటి ప్లాంట్లు, కామారెడ్డిలో సరస్వతి విద్యా మందిర్ బ్లాక్ నిర్మాణం.

జంగంపల్లి మరియు జనగామలో 102 ఇళ్ల నిర్మాణం, 10 మంచినీటి ప్లాంట్లు, కామారెడ్డిలో సరస్వతి విద్యా మందిర్ బ్లాక్ నిర్మాణం.


## కామారెడ్డి నియోజకవర్గంలో గ్రామపంచాయతీలకు
# ఆధునిక కార్యాలయ సామగ్రి
### దాత సుభాష్ రెడ్డి సేవా కార్యక్రమం ప్రారంభం

కామారెడ్డి, నేటిధాత్రి:
కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గంలో సామాజిక సేవా దృక్పథంతో ముందుకు సాగుతున్న దాత తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి మరో విశిష్ట సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గ్రామీణ పరిపాలన వ్యవస్థను బలోపేతం చేయాలనే లక్ష్యంతో, తన సొంత ఖర్చుతో ప్రతి గ్రామపంచాయతీకి సుమారు రెండు లక్షల రూపాయల వరకు ఆధునిక కార్యాలయ సామగ్రిని అందించేందుకు ముందుకు వచ్చారు.
గ్రామపంచాయతీలు ప్రజలకు అందించే సేవలు మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా కొనసాగాలంటే తగిన వసతులు అవసరమని భావించిన సుభాష్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామ సర్పంచ్‌లు, కార్యదర్శులు మరియు సిబ్బంది సౌకర్యవంతంగా పనిచేయడానికి అవసరమైన పట్టికలు, కుర్చీలు, సమావేశ పట్టికలు, కార్యదర్శి పట్టికలు తదితర సామగ్రిని అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరి 19, గురువారం రోజున మొదటి విడతగా సుమారు 50 నుండి 60 గ్రామపంచాయతీలకు సామగ్రి పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు, అధికారులు మరియు పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. ఈ సేవా కార్యక్రమం ద్వారా గ్రామపంచాయతీ కార్యాలయాల రూపురేఖలు మారి, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అవకాశం కలుగుతుంది. గ్రామీణాభివృద్ధి పట్ల తన అంకితభావాన్ని మరోసారి చాటుకుంటూ ప్రజాసేవే పరమోద్దేశంగా భావించి ఈ కార్యక్రమాన్ని చేపట్టిన సుభాష్ రెడ్డిని స్థానిక ప్రజలు, నాయకులు అభినందిస్తున్నారు. ఇకపై కూడా నియోజకవర్గ అభివృద్ధి కోసం విద్య, ఆరోగ్యం, మౌలిక వసతుల రంగాల్లో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.







**అక్షరాల 7 కోట్ల రూపాయలకు పైగా వెచ్చించి 'బీబీపేట'లో జిల్లా పరిషత్ పాఠశాల, రెడ్డిపేట మరియు చుక్కపూర్‌లలో ఇతర స్కూళ్ల భవనాలను నిర్మాణం.**

netidhatri · Netidhatri TV · netidhatri · Netidhatri News · 19-02-2026 · నేటిధాత్రి

# వైభవంగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం...

- కళ్యాణోత్సవానికి భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తులు, మహిళలు.
- శివనామస్మరణతో మారుమోగిన కేతకి ఆలయం
- పట్టువస్త్రాలు సమర్పించిన ఎంపీ, ఎమ్మెల్యే





**జహీరాబాద్, నేటిధాత్రి:** ఝరాసంఘం,అష్ట తీర్థముల సంఘ మం.. దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి నవహీనిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళ వారం నాడు శ్రీ కేతకి ఆలయంలో పార్వ తీ పరమేశ్వరుల కళ్యాణం మహోత్స వం అంగరంగ వైభవంగా నిర్వహిం చారు. ఈ కళ్యాణ మహోత్సవానికి జహీ రాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షే ట్కార్, జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్రావు హాజరై స్వామివారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు ఆలయ ప్రాంగాణంలో చూడముచ్చట గా అలంకరించిన పచ్చని తోరణాలు, పూ ల పందిళ్ళతో, పార్వతీ పరమేశ్వరుల క ళ్యాణం కన్నుల పండుగ జరిగింది. ఆలయ పురోహితులు, పేద బ్రాహ్మణుల వేదమంత్రాలు, సన్నాయి వాయిద్యా లు, అశేష భక్త జనాలు తిలకిస్తుండగా అమ్మవారి మాంగళ్య సూత్రధారి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అర్చకు లు, వేద బ్రాహ్మణుల మంత్రోచరణా లతో కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయంలో గణపతి పూ జతో పాటు, దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేకాలు అర్చనలతో కేతకీ ఆలయం భక్తులతో ఓం నమశివాయ నామస్మరణతో మారుమో గింది. ఈ కళ్యాణ మహోత్సవానికి అశేష భక్తజనంతో పాటు, పలు రాష్ట్రాలకు చెం దిన భక్తులతో పాటు, వివిధ గ్రామాల ప్ర జా ప్రతినిధులు, ప్రజలు, మహిళామణు లు, కళ్యాణోత్సవం తిలకించేందుకు హాజరయ్యారు. ఆలయ అర్చకులతో పాటు వేద బ్రాహ్మణుల మంత్రోచ్చణాల మధ్య కళ్యాణ మహోత్సవ ముహూర్త ఘడియలు సమీపిస్తున్న కొద్ది పార్వతీ పరమేశ్వరులకళ్యాణం చూదం రారండి అనే భావనతో భక్తుల ఎదురుచూస్తు ండగా 7 గంటలకు కళ్యాణ మహోత్సవా న్ని అర్చకులు, వేద బ్రాహ్మణులు, ముగించారు. స్వామి వారి కళ్యాణ మహోత్స వంలో అధిక మొత్తంలో దంపతులు పాల్గొన్నారు. అనంతరం భక్తులు కళ్యా ణ ప్రాప్తిరస్తూ అంటూ వారు పార్వతీ పరమేశ్వరులకు తీసుకొచ్చిన ముత్యాలు తలంబ్రాలను వేసి కళ్యాణ వైభోగం కనులారా చూసి ఆనందించారు. కళ్యాణ మహోత్సవానికి హాజరైన వారందరికీ స్వామి వారి ఆశీస్సులతో పాటు కుకుమ తో పాటు తీర్థప్రసాదాలు ఆలయ అర్చకు లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ పటేల్ కేతకి ఆలయ చైర్మన్ చంద్రశేఖర్ పాటిల్, ఝరాసంఘం గ్రామ సర్పంచ్ వినోద బాలరాజ్, గ్రామ ఉపసర్పంచ్ గడ్డం మమతా అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హనుమంతరావు పాటిల, మాజీ ఎంపిటిసి ఎంపీ రజిని ప్రియ సంతోష్ పాటిల్, మాజీ సర్పంచ్ బొగ్గుల జగదీశ్వర్, టౌన్ ప్రెసిడెంట్ ఏజాద్ బాబా నాగన్న పటేల్ సిను పటేల్ సజ్జన్ నాగేశ్వర్ మల్లన్న పటేల్ ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





**నేత్రపర్వంగా కేతకీలో రథోత్సవం...** ఝరాసంగం: అష్ట తీర్థాల సంగమం, దక్షిణ కాశిగా ప్రసిద్ధి చెందిన ఝరాసంగం కేతకీ సంగమేశ్వర స్వామి వారి దేవస్థానంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా ముగిశాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి 12:00 గంటలకు పార్వతీ సమేత సంగమేశ్వర స్వామి వారి రథోత్సవం నేత్రపర్వంగా సాగింది. పార్వతీ పరమేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అనంతరం స్వామి వారి ఉత్సవ మూర్తులను ఆలయం నుండి రథోత్సవం వరకు పల్లకిలో ఊరేగింపుగా తీసుకు వచ్చారు. స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను శోభాయమానంగా అలంకరించి రథంపై అధిష్టించారు. రథోత్సవాన్ని తిలకించేందుకు తెలుగు రాష్ట్రాల భక్తులే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక, చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు, భక్తులు వేలాదిగా తరలివచ్చారు. మంగళవాయిద్యాలు, ఢమరుక నాదాలతో అశేష జనవాహిని మధ్య రథోత్సవం నయనానందకరంగా సాగింది. రాత్రి 3 గంటల వరకు రథం ఊరేగింపు కొనసాగింది. ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జహీరాబాద్ డీఎస్పీ స్వయం పర్యవేక్షణలో ఝరాసంగం ఎస్సై క్రాంతి కుమార్ పటేల్ భారీ బందోబస్తు మధ్య ఉత్సవాలు ముగిశాయి.

# ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**జహీరాబాద్, నేటిధాత్రి:** బాలాజీ హాస్పిటల్ ఆధ్వర్యంలో జహీరాబాద్ నియోజకవర్గ ఝరాసంగం మండల బోరేగా గ్రామంలో బాలాజీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన గ్రామ నూతన సర్పంచ్ నాగేందర్ పటేల్ బుధవారం ప్రారంభించారు ఉచితంగా పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పిల్లల మరియు పెద్దల కోసం ఉచిత క్యాంప్ నిర్వహించిన బాలాజీ హాస్పిటల్ యజమాన్యాన్ని పలువురు అభినందించారు.

బిఎంటి, షుగర్, బిపి,వంటి పరీక్షలను ఉచితంగా చేశారు. అనంతరం రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ గ్రామ ప్రజలకు సూచించారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఉ ప సర్పంచ్ వార్డ్ మెంబర్లు కార్యకర్తలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# చైర్ పర్సన్, వైస్ చైర్ లను శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు




**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ మున్సిపాలిటీ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ఎన్నికలలో ఎంతో ఉత్కంఠ భరితంగా కొనసాగి చివరకు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు, సురేష్ కుమార్ షట్కార్, మాజీ మంత్రివర్యులు, డాక్టర్ చంద్రశేఖర్, తెలంగాణ రాష్ట్ర సట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, మాజీ ఇండస్ట్రియల్ చైర్మెన్ మొహమ్మద్ తన్వీర్, రాష్ట్ర నాయకులు ఉజ్వల్ రెడ్డి, ఉద్దండ రాజకీయ దురందరులు ఒకే వేదిక పైకి వచ్చి జహీరాబాద్ మునిసిపాలిటీలో అతిపెద్ద పార్టీగా అవతరించిన బిఆర్ఎస్ పార్టీని అద పాతాళానికి అణగదొక్కి మరోసారి జహీరాబాద్ గడ్డ కాంగ్రెస్ అడ్డ అని నిరూపించి పూర్వవైభవాన్ని తీసుకొచ్చారు నేడు మున్సిపాలిటీ చైర్ పర్సన్, వైఫ్ చైర్పర్సన్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, ఎంఐఎం పార్టీ కౌన్సిలర్లు, స్వతంత్ర అభ్యర్థులు అందరూ కలిసి గౌరవనీయులు అందరికీ ఆమోదయోగ్యులైనటువంటి మహమ్మద్ యూనుస్ గారిని చైర్పర్సన్ గా, శిరీష రెడ్డి గారిని వైఫ్ చైర్పర్సన్ గా ఎన్నుకొని జహీరాబాద్ పట్టణ బాధ్యతలన్నింటిని తమరి భుజస్కందాల పైన పెట్టడం జరిగింది. ఈ ఐదు సంవత్సరాలు పట్టణ అభివృద్ధికి అందరి సహకారం తీసుకొని అభివృద్ధిలో అగ్రగామిగా ఉంచడానికి శాయశక్తుల కృషి చేస్తారని ఆశిస్తూ జహీరాబాద్ నియోజకవర్గంలో మాజీ పార్లమెంట్ సభ్యులు స్వర్గీయ బాగా రెడ్డి గారి హయాంలో, అదేవిధంగా మాజీ మంత్రివర్యులు గీతారెడ్డి గారి ఆధ్వర్యంలో, అదేవిధంగా మాజీ మంత్రివర్యులు స్వర్గీయ మహమ్మద్ ఫరీదోద్దీన్ గారి ఆధ్వర్యంలో జహీరాబాద్ పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచిన మాట వాస్తవం అని తెలియజేస్తూ ఎన్నికైన జహీరాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ మహమ్మద్ యూనుస్ గారికి, వైస్ చైర్ పర్సన్ శిరీష రెడ్డి గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు,

# ఘనంగా శ్రీ సంఘమేశ్వర స్వామి ఆలయంలో శివ పార్వతుల కల్యాణ మహోత్సవం:



**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కార్ మరియు కర్ణాటక రాష్ట్ర మంత్రి వర్యులు ఈశ్వర్ కాంద్రే శివరాత్రి పండుగ సందర్బంగా శివపార్వతుల కల్యాణ మహోత్సవ కార్యక్రమములో పాల్గోనడం జరిగింది... ఈ మహోత్సవంలో ఝరాసంగం మండల అధ్యక్షులు హనుమంత్ రావు పాటిల్, ఆలయ చైర్మన్ శేఖర్ పాటిల్ , ఆలయం పాలకవర్గం మరియు మండల పెద్దలు, ప్రజాప్రతినిధులు,వివిధ గ్రామ సర్పంచులు,అధ్యక్షులు,నాయకులు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని శివపార్వతుల ఆశీర్వాదములు తీస్కున్నారు..

# బైక్ చోరీ



**జహీరాబాద్, నేటిధాత్రి:** సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండల కేంద్రం లోని శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి జాతర లో నిన్న రాత్రి అందజా 9 గంటలకు జీర్ల పల్లి గ్రామానికి చెందిన సంగమేశ్వర్ పాటిల్ గారి యొక్క బైక్ చోరికి గురైంది. బైక్ నెంబర్ AP23 A జె 4617 ఆచూకీ తెలిసిన వారు ఈ నెంబర్ కు తెలుపగలరు. 08555059758

# ఎన్నికల నియమావాలిని కుంగాలా తొక్కిన జహీరాబాద్ ఎన్నికల అధికారులు.



**జహీరాబాద్, నేటిధాత్రి:** బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే లు మాణిక్ రావు, చింత ప్రభాకర్, సునీతా లక్ష్మారెడ్డి డీసీఎంస్ చైర్మన్ శివకుమార్, ఎన్నికల ఇంచార్జీ దేవీప్రసాద్ నాయకులతో కల్సి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారికి (ఛూ=ఛా) ఫిర్యాదు. అలాగే జిల్లా కలెక్టర్ కు మరియు ప్రధాన ఎన్నికల అధికారులకు కూడా దరఖాస్తు రూపంలో ఫిర్యాదు చేసారు. ఎన్నికల నియామవాలి ప్రకారం రాష్ట్రం మొత్తంలో గెలచిన అభ్యర్థుల పేరులో తెలుగు అక్షరాలా ప్రకారం అభ్యర్థి పేరులోని మొదటి అక్షరం చైర్మన్ మరియు వైస్ చైర్మన్ ఎన్నికలు నిర్వహించాలి కానీ జహీరాబాద్ మున్సిపాలిటీలో అధికారులు మాత్రం రాష్ట్రా ప్రభుత్వనికి తలోగ్గి అధికార పార్టీ నాయకులు చెప్పినట్టుగా అభ్యర్థి పేరులోని మెదటి అక్షరం కాకుండా రాజకీయ పార్టీ పేరులోని మొదటి అక్షరంతో చైర్మన్, వాయిస్ చైర్మన్ ఎన్నికలు నిర్వహించి అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్ అభ్యర్థుల పేర్లు మొదటగా పిలిచి ఎన్నికలు నిర్వహించారు. ఇదే విషయంలో ఎన్నికల నియామవాలి ప్రకారం మీదటగా బిఆర్ఎస్ పార్టీ కి చెందిన కౌన్సిలర్ అభ్యర్థి అయినా" కట స్రవంతి " పేరును అధికారులు మొదటగా చైర్మన్ కొరకు పేరును ప్రతిపథటించాలి కానీ అధికారులు మాత్రం ఎన్నికల నియమావాలిని ఉల్లాగించి అధికార పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి అయినా యూనుస్ పెరు ను మొదటగా చైర్మన్ అభ్యర్థి గా ప్రతిపదించి ఎన్నికలు నిర్వహించి అధికార పార్టీకి చెందిన అభ్యర్థి చైర్మన్ గా చేశారు అని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే లు తెలిపారు. ఇదే విషయంలో అవసరం అయితే న్యాయపరంగా కూడా మందుకు వెళ్తాము అని చెప్పారు.


# పరిసరాల్లో సాయంత్రం సూర్యుడి అద్భుత దృశ్యం




**జహీరాబాద్, నేటిధాత్రి:** సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ పరిసర ప్రాంతాల్లో సాయంత్రం వేళ అస్తమిస్తున్న సూర్యుడు అద్భుతమైన ప్రకృతి సోయగాన్ని ఆవిష్కరించాడు. నారింజ వర్ణంలో మెరిసిన ఆకాశం, మేఘాల మధ్య నుంచి విరిసిన సూర్యకిరణాలు, చెట్ల సిల్హౌట్తో కూడిన దృశ్యం చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. ప్రశాంత వాతావరణంలో కనిపించిన ఈ అందమైన దృశ్యాన్ని స్థానికుడు బిజిలీపూర్ నరేష్ ములుగు తన కెమెరాలో బంధించారు. సాయంత్రం సమయంలో కనిపించిన ఈ ప్రకృతి దృశ్యం స్థానికులను ఎంతగానో ఆకట్టుకుంది.

# అంజమ్మ గడ్డ, హేమ్లా తండాలలో ఇందిరమ్మ ఇళ్ల ఘన ప్రారంభం.

## తండాల అభివృద్ధికి మౌలిక సదుపాయాలు కల్పిస్తాం ఎమ్మెల్యే.





**జడ్చర్ల, నేటిధాత్రి:** పేదల సొంతింటి కల సాకారం ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం పరిధిలోని రాజాపూర్ మండలంలో అంజమ్మ గడ్డ తండా మరియు హేమ్లా తండా (సింగమ్మ గూడ)లో రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు లబ్ధిదారులతో మాట్లాడుతూ.. ప్రభుత్వం పేదల గృహావసరాలను తీర్చేందుకు కట్టుబడి ఉందని తెలిపారు. ప్రతి అర్హుడికి గౌరవప్రదమైన నివాసం కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల ద్వారా అనేక కుటుంబాలు సొంతింటి కలను సాకారం చేసుకున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. అలాగే తండాల అభివృద్ధికి అవసరమైన రహదారులు, తాగునీరు విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలను దశలవారీగా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించే దిశగా పనిచేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, గ్రామ పెద్దలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# వేసవి తాగునీటి కొరత న్యాల్కల్ పంచాయతీ ముందస్తు చర్యలు



**జహీరాబాద్, నేటిధాత్రి:** న్యాల్కల్ గ్రామపంచాయతీ రానున్న వేసవిలో తాగునీటి కొరత రాకుండా ముందస్తు చర్యలు చేపట్టింది. గ్రామ సర్పంచ్ జ్యోతిలక్ష్మి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, మల్లి మెకానిక్ కిష్టన్నలతో కలిసి గ్రామంలోని మినీ వాటర్ ట్యాంకులను పరిశీలించారు. ట్యాంకుల పనితీరును తనిఖీ చేసి, మరమ్మతులు చేపట్టాలని సూచించారు. ట్యాంకుల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి, లీకేజీలను నివారించి నీటి వృథాను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామని, వేసవిలో గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీటిని సమృద్ధిగా అందించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నామని సర్పంచ్ తెలిపారు. నీటిని వృథా చేయకుండా వినియోగించాలని గ్రామస్థులకు సూచించారు.

# 2026 మున్సిపల్ ఎన్నికల్లో అన్ని వర్గాలకు న్యాయం చేసిన



**డెస్క్, నేటిధాత్రి:** ఇస్తానని మాట చెప్పి మరిపించి మాయ చేశాడని తెలిపారు 2026 మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా అన్ని కులాల వారీగా ఎమ్మెల్సీ ఎమ్మెల్యే గారు న్యాయం చేశారని మున్నూరు ఊరగానికి చైర్ పర్సన్ వైశ్యులకు వైస్ చైర్పర్సన్ మైనార్టీలకు ఐదు కౌన్సిలర్ స్థానాలు రెడ్డి వర్గానికి రెండు స్థానాలు బీసీలకు పెద్ద ఎత్తున కౌన్సిలర్ స్థానాలు కల్పించారని తెలిపారు అన్ని కులాల వారికి సన్మా న్యాయం చేసినందుకు ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి గారికి ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి గారికి జిల్లా ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు

# మున్సిపల్ ఎన్నికలు సక్సెస్ అధికారుల సంబరాలు



**జహీరాబాద్, నేటిధాత్రి:** సంగారెడ్డి జిల్లా, జహీరాబాద్ నియోజకవర్గంలో రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు పారదర్శకంగా, సజావుగా ముగిశాయి. ఈ విజయంతో మున్సిపల్ కమిషనర్ జైతురాం నాయక్, ఎమ్మార్వో దశరథ్ సిబ్బందితో కలిసి ఆనందోత్సాహాలతో ఫోటోలు దిగారు. విధులను సమర్థవంతంగా నిర్వహించిన సిబ్బందిని అధికారులు అభినందించారు.

అందరి సమిష్టి కృషితోనే ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని వారు పేర్కొన్నారు. ఈ ఎన్నికలు 2026 ఫిబ్రవరి 17న సాయంత్రం దాకా జరిగాయి.

# కౌన్సిలర్ గా గెలిచిన ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షునికి ఘన సన్మానం



**మెట్‌పల్లి, నేటిధాత్రి:** మున్సిపల్ ఎన్నికల్లో 20వ వార్డు నుంచి కౌన్సిలర్ గా గెలిచిన టీ యు డబ్ల్యూ జే ఐజేయు మెట్ పల్లి గౌరవాధ్యక్షులు మాసుల ప్రవీణ్ ను టీయూడబ్ల్యూజే ఐజేయు ప్రెస్ క్లబ్ సభ్యులు బుధవారం రోజున ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయు మెట్ పల్లి అధ్యక్షుడు డా: బూరం సంజీవ్, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్, ఉపాధ్యక్షులు జంగం విజయ్, అఫ్రోజ్ , జిల్లా కార్యవర్గ సభ్యులు సాజిద్ పాషా, బాసెట్టి హరీష్, గౌరవ సలహాదారులు దాసం కిషన్ ,క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, పింజర్ శివ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పొనగాని మహేందర్, కుర్ర రాజేందర్ ,యానం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహెల్ , హైమద్, ముత్యాల రమేష్ , ఓంకారి శ్రీనివాస్,బొల్లం రాజు,మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్ సభ్యులు ఆదిల్ పాషా, రమణ, ఏసమేని గణేష్, ఎండి అభిద్, శశి కుమారు, అమ్ముల ప్రవీణ్ ,తదితరులు పాల్గొన్నారు.

# కేతనపల్లిలో అరెస్టులపై ఏఐవైఎఫ్ ఖండన

**అక్రమ అరెస్టులు గృహనిర్బంధాలను ఖండిస్తున్నాం కొంకుల రాజేష్ అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు.**



**బెల్లంపల్లి, నేటిధాత్రి:** క్యాతనపల్లి మున్సిపాలిటీ 22 వార్డులకు ఎన్నికలు జరగగా పొత్తులో భాగంగా బీఆర్ఎస్ సిపిఐ 14 వార్డులు గెలవగా కాంగ్రెస్ 7వార్డులు ఒక ఇండిపెండెంట్ అభ్యర్థులు గెలవడం జరిగింది, మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికకు బీఆర్ఎస్ సిపిఐ కి తగిన మెజారిటీ ఉన్న అధికారంలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ మంత్రి ఎంపీలు ఈ ఎన్నిక ను వాయిదా వేయటానికి కుటిల ప్రయత్నాలు చేస్తున్నారు, నిన్న కేతనపల్లి మున్సిపాలిటీలో బిఆర్ఎస్ సిపిఐ కౌన్సిలర్ల మీద జరిగినటువంటి దాడి వైఖరిని చూస్తే ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతుందని కళ్లకు కొట్టొచ్చినట్టుగా కనిపిస్తుంది నిన్న జరిగినటువంటి దురాగాతానికి ఈరోజు కేతనపల్లి బంద్ కి సిపిఐ బిఆర్ఎస్ బందు పిలుపు ఇవ్వడం జరిగింది, ప్రభుత్వం ఈ బందు కొనసాగకుండా పోలీస్ బలగాలను పట్టణంలోని మోహరించి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వనం సత్యనారాయణ నీ అరెస్టు చేసి జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్, మిగతా కామ్రేడ్స్ అందరి ఇంటి వద్ద బీఆర్ఎస్ నాయకుల ఇంటి వద్ద పోలీస్ బలగాలను పెట్టి వారిని ఇంట్లోనే నిర్బంధించి హౌస్ అరెస్టులను చేయడాన్ని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ మంచిర్యాల జిల్లా సమితి తీవ్రంగా ఖండిస్తోందని వారన్నార, మంత్రివర్యులు ఇప్పటికైనా ప్రజల తీర్పును గౌరవించి క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, ఎన్నికను సజావుగా జరగనివ్వాలని నిర్బంధాలతో తెలంగాణ ప్రజలను అణిచివేయలేరని గ్రహించాల్సిందిగా కోరుతున్నాం.

# రంజాన్ సందర్భంగా సరైన నిర్వహణ పరిశుభ్రత ఏర్పాట్ల నిర్వహించాలి



**జహీరాబాద్, నేటిధాత్రి:** పవిత్ర రంజాన్ మాసం సమీపిస్తున్న తరుణంలో, కోహీర్ మున్సిపల్ కార్పొరేషన్ మసీదు, పాటు కోహీర్ ఇతర కేంద్ర మసీదుల ప్రాంగణాలలో పరిశుభ్రతపై దృష్టి పెటలని. రంజాన్ పండుగ వేళ ముస్లిం సోదరులు ప్రార్థనల కోసం భారీగా తరలివచ్చే మసీదు కట్టడాల పరిసరాలను క్లీన్ అండ్ గ్రీన్గా ఉంచాలని అధికారులు నిర్ణయించాలని వార్డ్ నంబర్ 13 లో ఇందులో భాగంగా బుధవారం కమిషనర్ వినతి అందించారు ప్రాంతంలో పర్యటించి పారిశుద్ధ్య పనులను స్వయంగా పరిశీలించి. చుట్టూ ఉన్న కొన్ని ప్రాంతాలను సందర్శించాలని. ఈ పర్యటన సందర్భంగా, ఆయన మసీదు, ప్రాంతాల్లో పారిశుద్ధ్య కార్యకలాపాలను సమీక్షించాలని. పవిత్ర ఇస్లాం మాసం ప్రారంభం కానుండటంతో కోహీర్ పట్టణంలోని రోడ్లు, జంక్షన్లను పరిశుభ్రంగా విధి దీపాలు తాగునీటి సమస్య ఇలాంటి ఇబ్బందులు రాకుండా అధికారులను ఆదేశించాలని కోరారు.

# ఎట్టకేలకు జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ పీఠం కాంగ్రెస్ కైవసం



- మున్సిపల్ ఛైర్మన్ గా మహమ్మద్ యూనుస్, వైస్ చైర్మన్ గా కొత్తకాపు శిరిష..
- కాంగ్రెస్ ఖాతాలోకి జహీరాబాద్, కోహీర్ మున్సిపల్ ఛైర్మన్ పీఠాలు..
- రెండు మున్సిపాలిటీలల్లో ఎగిరిన కాంగ్రెస్ జెండా..

**జహీరాబాద్, నేటిధాత్రి:** ఎట్టకేలకు జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ ఎన్నికలో ఉత్కంఠకు తెరపడింది. కోరమ్ లేక సోమవారం నాడు వాయిదా పడిన ఈ ఎన్నిక చివరకు మ్యాజిక్ ఫిగర్ రాజకీ యాలతో ముగిసి మంగళ వారం కాంగ్రెస్ పార్టీ చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకుంది. వివరాలలోకి వెళితే సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్ మున్సి పాలిటీలో మొత్తం 37 వార్డులు ఉన్నాయి. బీఆర్ఎస్ 15, కాంగ్రెస్ 14, బీజేపీ 3, ఎంఐఎం 2, స్వతంత్రులు 3 స్థానాలు గెలుచుకోగా, జహీరాబాద్ ఎమ్మెల్యే, ఎంపీ లు ఈ మున్సిపాలిటీలో ఎక్స్ ఆఫీసియో సభ్యులుగా నమోదు కావడంతో మొత్తం 39 మంది సభ్యులు కాగా, చైర్మన్ ఎన్నికకు అవసరమైన మ్యాజిక్ ఫిగర్ 20 సభ్యుల మద్దతు దక్కించుకోవడం కీలకంగా మారింది. సోమవారం నాడు కాంగ్రెస్ కౌన్సిలర్లు హాజరు కాకపోవడంతో కోరమ్ లేక ఎన్నిక వాయిదా పడింది. మంగళవారం జరిగిన చైర్మన్ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలతో కలిసి ఎమ్మెల్యే మాణిక్ రావుతో కలిపి 19 మందితో బిఆర్ఎస్ మద్దతు కూడగట్టగా, కాంగ్రెస్ పార్టీ ఎంఐఎం ఇద్దరు, ముగ్గురు స్వతంత్రులను తమవైపు తిప్పుకుని ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ మద్దతుతో మ్యాజిక్ ఫిగర్ కు కాంగ్రెస్ చేరుకోగా, ఛైర్మన్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. 15 వ వార్డు నుంచి ఎన్నికైన కాంగ్రెస్ కౌన్సిలర్ మహమ్మద్ యూనుస్ చైర్మన్ గా, 16 వ వార్డు నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఎన్నికైన కొత్త కాపు శిరీష వైస్ చైర్మన్గా ఎన్నికయ్యారు. ప్రమాణ స్వీకారం అనంతరం కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు..

# ఆర్టీసీ బస్సు సర్వీసును ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్



**భూపాలపల్లి, నేటిధాత్రి:** బుధవారం టేకుమట్ల మండలం ఎంపేడు గ్రామం నుండి జమ్మికుంట వరకు వయా వావిలాల మీదుగా నడిచే ఆర్టీసీ బస్సు సర్వీసును ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఘనంగా ప్రారంభించారు. ఈ కొత్త బస్సు సర్వీస్ ప్రారంభంతో ఎంపేడు, వావిలాల పరిసర గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం మరింత సులభతరం కానుంది. విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు సాధారణ ప్రజలకు జమ్మికుంటకు వెళ్లడం సౌకర్యవంతంగా మారనుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో రవాణా సౌకర్యాల మెరుగుదల ముఖ్యమని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ రామకృష్ణ ఆర్టీసీ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో అక్రమ కేసులపై తాహసిల్దార్ కి వినతిపత్రం.




**కల్వకుర్తి, నేటిధాత్రి:** నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలో ఉప్పల వెంకటేష్ పాపిశెట్టి రామకృష్ణ లపై పెట్టిన అక్రమ కేసులను బే షరతుగా వెంటనే ఎత్తివేయాలని కల్వకుర్తి పట్టణంలోని ఆర్యవైశ్యులందరూ స్వచ్ఛందంగా వారి యొక్క వ్యాపార సముదాయాలను మూసివేసి బంద్ పాటించి స్థానిక వాసవి మాత దేవాలయం నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు బైక్ లతో ర్యాలీగా వెళ్ళి తహసీల్దార్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఆర్యవైశ్య మహాసభ నాయకులు పట్టణంలోని ఆర్య వైశ్యులు అందరూ పాల్గొన్నారు.

# మురికి కాలువలశుభ్రం చేయించిన సర్పంచ్.



- చాట్ల విజయ రవీందర్.

**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని సర్పంచ్ గ్రామంలో రెండు సంవత్సరాల నుంచి పేరుకుపోయిన మురికి కాలువలో చెత్త పేరుకుపోవడం వర్షాల పట్ల దోమలు వ్యాప్తి చెంది గ్రామ ప్రజలు ఇబ్బంది పడడం ప్రజల ఆరోగ్యం పరిశుభ్రత కోసం సర్పంచి చొరవ తీసుకొని చెత్తను మట్టిని తొలగింపు చేశారు గత రెండు మూడు రోజుల్లో గ్రామ సర్పంచ్ చాట్ల రవీందర్ విజయ కార్మికులను ఏర్పాటు చేసి గ్రామంలో మురికి కాలువలను శుభ్రం చేయించి గ్రామ వీధుల్లో మురికి నీరు నిలవకుండా ప్రధాన కాలువలో పేర్కొన్న చెత్త చెదారాన్ని కార్మికులతో శుభ్రం చేయించారు దోమల నివారణ గురించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఊరు మొత్తం స్ప్రే చేయించారు గ్రామ ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని గ్రామంలో వీధి దీపాలు తాగునీటి సరఫరా మురికి కాలువలు శుభ్రం చేయించడం ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడడం గ్రామ సర్పంచ్ గా నా బాధ్యత అని తెలిపారు ఆయన వెంట వార్డు సభ్యులు ఏలేటి మధుకర్ రెడ్డి గుడిమల్ల జయసుధ రమేష్ చెక్క నరేష్ చెక్క వెంకటేష్ పాల్గొన్నారు

# హకింపేట్ డిపోలో ఆర్టీసీ జెఏసి పోస్టర్ ఆవిష్కరణ



**మేడ్చల్, నేటిధాత్రి:** చలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సికింద్రాబాద్ రీజియన్ ఆర్టీసీ జేఏసీ చైర్మన్ గోపు శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు ఆర్టీసీ హకింపేట్ డిపోలో బుధవారం ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకై 24 ఫిబ్రవరి చలో సెక్రట్రియేట్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా గోపు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని లేదంటే ఆర్టీసీ సత్తా చాటి ప్రభుత్వాన్ని ఎండగడతామన్నారు. ఆర్టీసీ జేఏసీ పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ చలో సెక్రటేరియట్ కార్యక్రమానికి భారీగా తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నామల కృష్ణ, నాగరాజు, రమేష్, గ్యారేజ్ సెక్రటరీ రఘు, రాంచందర్, సుజిత్, మౌలానా రాజేందర్, పద్మ, సింధు, నాగమణి, విజయలక్ష్మి, భాగ్యలక్ష్మి, సరిత ఉద్యోగులు పాల్గొన్నారు

# 33 వ వార్డులో పర్యటించిన చైర్మన్ మాధవి రమేష్



**వనపర్తి, నేటిధాత్రి:** వనపర్తి పట్టణంలో 33 వ వార్డులో మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్ బుధవారం ఉదయం పర్యటించారు ఈ మేరక వార్డులో దివంగత మాజీ ఎమ్మెల్యే జయ రాములు ఇంటి దగ్గర న్యాయ వాది కృష్ణ మోహన్ ఇంటి ఎదురు గా ఉన్నమోరిని పరిశీలించారు మోరీ మొత్తం కావడం వల్ల పందికొక్కులు ఎలుకలు స్వరంగాలు పెట్టి ఇండ్లలోకి వస్తున్నాయని వార్డు ప్రజలు మున్సిపల్ చైర్మన్ దృష్టికి తెచ్చారు ఈ సందర్భంగా ఎస్ ఎల్ ఎన్ మాధవి రమేష్ మాట్లాడుతూ డ్రైన్ నిర్మాణానికి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకుపోయి కృషి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు వార్డు పర్యటనలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కూరగాయల రవీందర్ వార్డు ప్రజలు జ్ఞానేశ్వర్ యాదవ్ మహేష్ కుమార్ ఈ మేరకు 33 వ వార్డు లో పేదలకు ప్రభుత్వం చే ఇండ్ల నిర్మాణం అదేవిధంగా పురాతనమైన డ్రైన్స్ ఉన్నాయని కొత్తగా చేపట్టాలని మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఏర్పుల సుమిత్రమ్మ మున్సిపల్ చైర్మన్ ఎస్ ఎల్ ఎన్ మాధవి రమేష్ దృష్టికి తెచ్చారు ఈ మేరకు వారు వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు తో చర్చించి వార్డులో ఉన్న సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు ఈ కాలువను దొంత నందు ఇశీ టి ముందర కలపాలని వార్డు ప్రజలు మున్సిపల్ కమిషనర్ చైర్మన్ విజ్ఞప్తి చేశారు

# రాష్ట్ర స్థాయి సీఎం కప్ ఖోఖో పోటీలకు ఇస్సిపేట క్రీడాకారుడు



**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి:** మొగుళ్లపల్లి మండలం ఇస్సిపేట గ్రామానికి చెందిన గాజుల కేదారి, సుజాత కుమారుడు శ్రీ గాజుల మురళి కృష్ణ ఈ నెల 12వ తేదీన భూపాలపల్లి జిల్లా పోటిల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు జిల్లా యువజన క్రీడా అధికారి చిర్ర రఘు, సీనియర్ క్రీడాకారుడు పాడుగుల శివకుమార్, వ్యాయమ ఉపాధ్యయులు, రాజయ్య, అజయ్, సురేష్, ఆనంద్ తెలిపారు, ఈ కార్యక్రమాన్ని ఉద్యేశించి స్థానిక గ్రామ సర్పంచ్ యర ముకుంద రెడ్డి, అభినందనలు తెలిపారు ఈ నెల 20నుండి 23వరకు రాష్ట్ర స్థాయి పోటీలు నల్గొండ లో జరుగుతాయి జిల్లా జట్టు నుండి మంచి ప్రతిభ కనబరిచి రానున్న రోజుల్లో గ్రామానికి జిల్లా కి మంచిపేరు తీసుకురావాలని సీనియర్ క్రీడాకారులు, గ్రామ ప్రజలు మరియు పెద్దలు తెలిపారు

# సీఎం కప్ టోర్నమెంటు రాష్ట్ర స్థాయి పోటీలకు విజ్ఞాన భారతివిద్యార్థులు



**మేడ్చల్, నేటిధాత్రి:** క్రమశిక్షణతో కూడిన లక్ష్యసాధన ఉంటే ఎంతటి విజయమైన సాధ్యమైతుందని ప్రైవేట్ (ట్రస్మా )స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోనె హనుమంత రెడ్డి, విజ్ఞాన భారతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కరస్పాండెంట్ బీ జంగారెడ్డి అన్నారు. జిల్లా స్థాయిలో జరిగినటువంటి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి విజ్ఞాన భారతి పాఠశాల తుంకుంట విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. దీంతో బుధవారం విద్యార్థులను పాఠశాలలో అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అండర్ -14 లాంగ్ టెన్నిస్ లో పి.ఆంజలీనా, ఏ.రాజీవ మైత్రి అండర్- 16 వెయిట్ లిఫ్టింగ్ లో, బి రుద్ర ఆదిత్య, అండర్ -18 కోకోలో వి.హేమలత, జి నిహారిక లు రాష్ట్ర స్థాయి లో జరిగే సీఎం కప్ టోర్నమెంటులో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ గోనే సంగీత, పిఈటీ మహేష్ పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి సర్పంచ్ జాడి రాంబాబు పరామర్శ



**మృతుడి కుటుంబాన్ని పరామర్శించి పెద్దకర్మకు 50 కేజీల బియ్యం అందజేసినా బుట్టాయిగూడెం సర్పంచ్ జాడి రాంబాబు గారు.....**

**ఏటూరునాగారం, నేటిధాత్రి:** మంత్రివర్యులు సీతక్క గారి ఆదేశాల మేరకు డీసీసీ అధ్యక్షులు పైడకుల యువనేత కుంజా సూర్య గార్ల సూచనల మేరకు కన్నాయిగూడెం మండలంలోని బుట్టాయిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సునార్కని బిక్షపతి గారి తండ్రి (సునార్కని బత్కయ్య) గారు ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఈరోజు వారి పెద్ద కర్మ ఉండగా బుట్టాయిగూడెం సర్పంచ్ జాడి రాంబాబు గారు బుట్టాయిగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి పెద్దకర్మ కు 50 కేజీల బియ్యం ఇచ్చి వారి కుటుంబానికి అన్ని విధాలుగా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అని హామీ ఇచ్చారు...ఈ కార్యక్రమం బుట్టాయిగూడెం గ్రామ కాంగ్రెస్ నాయకులు, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ వార్డు మెంబెర్స్ సునార్కని ఆనందరావు, జాడి సమ్మయ్య, మరియు గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు సోషల్ మీడియా వారియర్స్ తదితరులు పాల్గొన్నారు

# మునిసిపల్ ఫలితాలే బేస్.. పాత పద్ధతిపై పరిషత్ ఎన్నికలు ఎంపీటీసీ, జడ్పీటీసీ పదవులు రద్దు




**జహీరాబాద్, నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం జరిగిన మునిసిపల్ ఎన్నికలు కాంగ్రెస్ కి రాజకీయంగా కీలక టర్నింగ్ పాయింట్ అయ్యాయి. ఇదే జోష్తో ఎన్నికల పోవాలని ఆలోచన రాష్ట్ర కాంగ్రెస్ శ్రేణులు రాబోయే మండల, జిల్లా పరిషత్ ఎన్నికల వ్యూహంపై దృష్టి పెట్టాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకుంటున్న వేగవంతమైన నిర్ణయాలు, పరిపాలనలో చూపుతున్న చురుకుదనం, స్థానిక సంస్థలపై ఫోకస్ కారణంగా పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది. గ్రామ స్థాయి నుండి పట్టణాల వరకు నాయకత్వాన్ని బలోపేతం చేస్తూ కాంగ్రెస్ ప్రక్షాళన కొనసాగితే, రాబోయే మండల, జిల్లా పరిషత్ ఎన్నికల్లో 90 శాతం వరకు విజయం సాధించే అవకాశముందని రాజకీయ వర్గాల అంచనా. ఇక ఎన్నికల విధానంలో కూడా మార్పులపై చర్చ జోరందుకుంది. ఎంపీటీసీ, జడ్పీటీసీ వ్యవస్థకు బదులుగా దాదాపు 35 ఏళ్ల క్రితం అమలులో ఉన్న పరోక్ష ఎన్నికల విధానాన్ని తిరిగి తీసుకురావాలన్న అభిప్రాయం ఈరోజు జరిగే సమావేశాల్లో వినిపిస్తున్నట్టు సమాచారం. ఆ పాత పద్ధతిలో రెండు బ్యాలెట్ పత్రాల ద్వారా మండల పరిషత్, జిల్లా పరిషత్ అధ్యక్షులను ఎన్నుకునే విధానం అమలు చేస్తే క్షేత్ర స్థాయిలో బలమైన నెట్వర్క్ కలిగిన కాంగ్రెస్ పార్టీలకు ఈ విధానం వల్ల ప్రయోజనం చేకూరుస్తుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. గడిచిన మునిసిపల్ ఎన్నికల ట్రెండ్ను బేస్గా తీసుకుని పలువురు నాయకులు "ఇదే సరైన పద్ధతి" అంటూ తమ అభిప్రాయాన్ని వెల్లడిస్తున్నారని సమాచారం. పార్టీ కొంత ప్రక్షాళన పూర్తిగా జరిగి, స్థానిక నాయకత్వం మరింత బలోపేతం అయితే కాంగ్రెస్కు భారీ రాజకీయ లాభం కలుగుతుందని అంతర్గత చర్చలు సూచిస్తున్నాయి. ఈరోజు జరగనున్న కీలక సమావేశంలో పరిషత్ ఎన్నికల విధానం, సభ్యుల పాత్ర, బ్యాలెట్ విధానం వంటి అంశాలపై స్పష్టమైన నిర్ణయం తీసుకునే అవకాశముందని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. ఈ పరిణామాలు రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీయగా, మండల, జిల్లా పరిషత్ ఎన్నికల సమీకరణాలు పూర్తిగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ శ్రేణులు మాత్రం "పునర్వ్యవస్థీకరణలో చాలా కాలం క్రితం అమలులో ఉన్న పాత ఎన్నికల విధానం" ప్రకారం ఎన్నికల్లోకి వెళ్తే, గ్రామీణ స్థాయిలో పార్టీ మరింత బలపడుతుందని ధీమా కాంగ్రెస్ వర్గాలు వ్యక్తం చేస్తున్నాయి,

# వైస్ చైర్మన్గా బాదం రమేష్ ఆర్యవైశ్యుల ఆనందోత్సాహం



**వైస్ చైర్మన్ గా బాదం రమేష్ ఆర్యవైశ్యుల ఎన్నో సంవత్సరాల కల నెరవేర్చిన ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి గారు ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి గారు ఆనందంలో ఆర్యవైశ్యులు**

**నాగర్కర్నూలు, నేటిధాత్రి:** ఎన్నో సంవత్సరాలుగా నెరవేరని కల నేటికి కూచుకుల్ల వారి ఎమ్మెల్సీ ఎమ్మెల్యే ద్వారా నెరవేరడం ఎంతో సంతృప్తి ఇచ్చిందంటూ ఆర్యవైశ్యులు మరియు అనుబంధ సంఘాలు ఆనందం వ్యక్తం చేశారు నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం ఎమ్మెల్యే సమక్షంలో ఆర్యవైశ్యకు చెందిన బాదం రమేష్ వైస్ చైర్మన్ గా ప్రకటించడంతో ఆర్యవైశ్యుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి అనంతరం వైస్ చైర్మన్ బాదం రమేష్ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని ప్రజలకు మరింత సేవలు చేసి వారి మనసుల్లో తానం సంపాదిస్తానని నాకు ఈ అవకాశం ఇచ్చిన ఎమ్మెల్యే ఎమ్మెల్సీ గారికి కృతజ్ఞతలు తెలిపారు అనంతరం మాజీ కౌన్సిలర్ బాదం సునీత మాట్లాడుతూ 2014లో మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి ఆయంలో పదవుల సర్దుబాటులో వైశ్యులకు న్యాయం జరగలేదని 2019 మున్సిపల్ ఎన్నికలలో భాగంగా చైర్పర్సన్ జర్నల్ మహిళా రిజర్వేషన్ కావడంతో అప్పటి మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి వైశ్యులకు

# బాలికపై అత్యాచారం, హత్య కేసులో నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష

▶▶ రూ.50 వేల జరిమానా విధించిన పోక్సో ప్రత్యేక కోర్టు





**మహబూబాబాద్, నేటిధాత్రి:** మరిపెడ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన బాలికపై అత్యాచారం, హత్య కేసుకు సంబంధించిన దారుణ ఘటనలో నిందితుడికి మహబూబాబాద్ జిల్లా పోక్సో ప్రత్యేక కోర్టు యావజ్జీవ కారాగార శిక్షతో పాటు రూ. 50,000 జరిమానా విధిస్తూ కఠిన తీర్పు వెలువరించింది. 2021 సంవత్సరంలో బాధిత బాలిక తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మరిపెడ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. భారతీయ దండన చట్టం సెక్షన్లు 376(2) (ఎన్), 302 మరియు పోక్సో చట్టం–2012 సెక్షన్ 3 ఆర్/ డబ్ల్యు 4 కింద కేసు నమోదు చేసి సమగ్ర దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో నిందితుడైన ధర్మసోత్ రాజేష్ (22), తండ్రి మంగీలాల్, ధర్మారం తండా గ్రామం, మరిపెడ మండలం నివాసి అనే వ్యక్తిని కోర్టు దోషిగా నిర్ధారించింది. న్యాయమూర్తి ఎండీ . అబ్దుల్ రఫీ, సెక్షన్ 235(2) ప్రకారం యావజ్జీవ కారాగార శిక్షతో పాటు రూ. 50,000 జరిమానా విధించారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా పోలీస్ అధికారులు ఎంతో శ్రమించి, ప్రతి ఆధారాన్ని శాస్త్రీయంగా సేకరించి, సాక్ష్యాలను పకడ్బందీగా సమర్పించారు. అప్పుడు దర్యాప్తు అధికారిగా పనిచేసిన సాగర్, సీఐ మరిపెడ ఘటనకు సంబంధించిన ప్రతి అంశాన్ని సూక్ష్మంగా పరిశీలించి, సాక్ష్యాలను బలంగా రూపొందించారు. కోర్టు లైజన్ అధికారిగా ఎస్. జీవన్ (ఎస్.ఐ --డీసీఆర్బి) కోర్టు ప్రక్రియలో సమన్వయం నిర్వహించారు. బ్రీఫింగ్ అధికారిగా ఎస్ . రాజకుమార్ గౌడ్, సీఐ మరిపెడ సమగ్ర మార్గదర్శకత్వం అందించారు. కేసు డాక్యుమెంటేషన్ బాధ్యతలను సి.హెచ్ శ్రీనివాస్ (హెడ్ కానిస్టేబుల్--1777) సమర్థంగా నిర్వహించారు. ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొంపెల్లి వెంకటయ్య బలమైన వాదనలు వినిపించడం ద్వారా కేసు విజయవంతంగా ముగియడానికి కీలక పాత్ర పోషించారు. పోలీస్ బృందం నిరంతర కృషి, సమన్వయం, పట్టుదల ఫలితంగానే నిందితుడికి కఠిన శిక్ష పడిందని అధికారులు తెలిపారు. బాలలపై జరిగే ఘోర నేరాలకు చట్టపరంగా గట్టి చర్యలు తీసుకుంటామని మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖ స్పష్టం చేసి ప్రజలలో నమ్మకం పెంపొందించి ఈ సందర్భంగా తెలిపారు.

# పేటకాంగ్రెస్ విజయం వెనుక త్యాగధనులు,

▶▶ అధినాయకుని గౌరవించి మాటకు విలువ ఇచ్చారు,,,,,, ▶▶ రెబల్గా పార్టీకి అన్యాయం కన్నా గెలుపు కోసం త్యాగం,,,,

▶▶ ఒక్కొక్క గడ్డిపరక ఏనుగుని బంధించినట్టు,,,,,, ▶▶ ఐక్యమత్యానికి వారీ సహకారం,,,,,, ▶▶ విజయానికి వీ రు కూడా భాగస్తులే,,,,





**రామాయంపేట, నేటిధాత్రి:** జిల్లాలో రాష్ట్రంలో కాంగ్రెస్ అనుకున్నట్టు కాకుండా విజయం చాలాచోట్ల దోబూచులాడింది. అధికారం ఉన్న నాయకులు ఉన్న ప్రజల్లో సంశయమైన దోబూచులాట కాంగ్రెస్ ఓటమికి చాలాచోట్ల ఆటంకాలు ఏర్పడ్డాయి మెదక్ జిల్లాలో కూడా బి ఆర్ఎస్ బిజెపి పార్టీలు మెదక్ జిల్లాలోని కాక రాష్ట్రంలో తీవ్రమైన పోటీని బలమైన అభ్యర్థులను మాజీ అధికార పార్టీ అయితే డబ్బులను పెద్ద ఎత్తు న పెట్టి కాంగ్రెస్కు పెద్ద సవాలే విసిరింది రామాయంపేట మున్సిపల్ కు వస్తే అధికారం ఉన్న ఎమ్మెల్యే పదవి ఉన్నా స్థానిక ఎన్నికల్లో గతం నుండి పది సంవత్సరాలుగా అన్ని స్థానిక సంస్థల పదవులను ఏకపక్షంగా సాధించి కాంగ్రెస్ ను పంజరంలో వేసిన ఘనత విఆర్ఎస్ పార్టీ దే గతంలో అనైక్యత పార్టీలో నుండి కోవట్లు టిఆర్ఎస్కు పెద్ద మొత్తంలో ఉండడమే కాకుండా అధినాయకత్వం కూడా లేకపోవడంతో ఎవరికి వారే యమునా తీరే ఇక్కడ ఉన్న నాయకులు పోతే పోనీ నాకేంటి మాకు మాత్రం నాయకత్వానికి లోటు లేదు అనే ధోరణిలో గడిచింది కాబట్టి టిఆర్ఎస్ కు పోటీ లేకుండా సాధించాలన్నది పరిశీలిస్తున్న భావన కానీ మైనంపల్లి మంత్రాంగం అందర్నీ ఏకతాటిపై తీసుకువచ్చి నయాన భయాన ఒకే అభ్యర్థికి విజయానికి సహకరించాలని ఆదేశాలు చాలా బాగా పనిచేశాయి. యువజన కార్యకర్తలు సాకేత్ రెడ్డి పుట్టి నికుల్ తమ కు టికెట్టు ఇచ్చే అవకాశం ఉన్న కేటాయించకపోవడం పట్ల ఏమాత్రం కూడా స్వార్థంతో ఆలోచించకుండా నిస్వార్థంగా అభ్యర్థుల గెలవడానికి కారణమయ్యారు..పార్టీ ఐక్యమత్యంతో పాటు కోవట్లను కూడా జాగ్రత్తగా గమనిస్తూ వారికి ఎన్నికలు దూరంగా ఉంచడం మరొక ఆలోచన ఇకపోతే అధినాయకత్వానికి గెలిచే సస్తావున్న అభ్యర్థులు కూడా పార్టీ ధ్రువీకరించిన అభ్యర్థులకు పూర్తి సహకారం అందించడమే కాక ముందుండి ఓట్లను సంపాదించడం మరొకటి విజయానికి సాధ్యమైంది రెబ్బలు ఒకటి రెండు చోట్ల ఇతర పార్టీల అనుమతితో నిలబడ్డ వారిని పూర్తిగా ఓడించే ప్రయత్నం పూర్తిగా సఫలమైంది 12వ వార్డులో గతంలో షరాబు శ్యామ్ కుమార్ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో బలంగా ఆర్థికంగా గెలిచి సత్తా ఉన్న గతంలో తనతో ఓడిపోయిన పోచమ్మల గణేష్ కు ఛాయిస్ ఇవ్వడం ప్రచారంలో ఉండి కాంగ్రెస్కు బలంగా ఓట్లు తేవడం నిజంగా అతను త్యాగానికి పార్టీ ప్రతిఫలం ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఒకటో వార్డులో గతంలో కాంగ్రెస్ పార్టీ నుంచి కొన్ని సీట్లలో టిఆర్ఎస్ గాలిని అడ్డుకొని గెలిచి నిలిచిన బుర్ర అనిల్ కుమార్ చైర్మన్ కాండిడేట్ నాగరాజు లావణ్య కు పెద్ద విజయాన్ని సాధించి పెట్టాడు పట్టణ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నుకోబడ్డ చింతల స్వామి 11 లో అతనికి అవకాశం ఉన్న కాంగ్రెస్ నిలబెట్టిన అభ్యర్థికి పూర్తి న్యాయం చేయడం ఏడో వార్డులో గొలుపర్తి 700 ఓట్లు గ్రామంలోని ఉండడం గత కొన్ని సంవత్సరాలుగా పచ్చుంటి రాము పోటీ కాంగ్రెస్ పార్టీకి లాభం చేకూర్చేదైన చైర్మన్ భర్త నాగరాజుకు త్యాగం చేసి పార్టీకి లాభం చేకూర్చాడు .అందుకే రామాయంపేట మెదక్ జిల్లాలో వేస్తున్న పోటాపోటీ బిఆర్ఎస్ గారికి ఐకమత్యములు మరియు త్యాగాలతో విజయం చేకూర్చడంలో భాగస్వాములు అయ్యారని చెప్పవచ్చు.

# బిల్లు రద్దు కై ఉద్యమిస్తూనే,చట్టాన్ని రక్షించుకోవాలి



**నిజాంపేట్, నేటిధాత్రి:** ఉపాధి హామీ పనులు జరిగే ప్రదేశంలో డి బిఎఫ్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న కూలీల లో కలవడం జరిగింది. ఈ సందర్భంగా సంజీవ్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ కూలీల హక్కులను హరిస్తుందని, కూలీల గొంతును నొక్కేందుకే వీబీ గ్రామ్ జీ బిల్లు 2025 ను తీసుకువస్తుందని,బిల్లు రద్దుకై ఉపాధి హామీ కూలీలు ఐక్యంగా ఉద్యమించి,ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించుకోవాలని డిబిఎఫ్ జిల్లా అధ్యక్షులు కూలీలకు పిలుపునిచ్చారు.సోమవారం నాడు నిజాంపేట మండలం వెంకటాపూర్ కె గ్రామంలో ఉపాధి హామీ పనుచేస్తున్న కూలీలను కలిసి చట్టానికి జరిగే నష్టాలను వివరిస్తూ చట్టాన్ని కాపాడుకోవాలని కోరారు.కేంద్రములో అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఉపాధి హామీ చట్టాన్ని అడుగడుగున ఉల్లంఘింస్తూ కూలీల హక్కులను పూర్తిగా తీసివేస్తూ పనికి దూరం చేయడానికి ప్రయత్నం చేస్తుందని అన్నారు.ఉపాధి హామీ చట్టాన్ని యదవిధంగా కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దేశంలో వామపక్షాలు, సామాజిక శక్తుల తీవ్రమైన ఒత్తిడితో వచ్చిన యంజి ఎన్ అర్ ఇజిఎను తీసివేసేందుకు బిజెపి ప్రయత్నం చేస్తుందని అన్నారు.కూలీలకు పని హక్కులను కల్పించిన మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి విబి గ్రామ్ జి బిల్లు 2025 పేరుతో కేంద్ర ప్రభుత్వం ముందుకు రాబోతుందన్నారు.దేశంలో రైతాంగ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా దేశంలోని రైతాంగం ఐక్య పోరాటం చేసి నల్ల చట్టాలను రద్దు చేసుకున్నారన్నారు. నాటి రైతుల స్ఫూర్తితో కూలీలు పోరాటం చేసి ఉపాధి హామీ పని హక్కులను రక్షించుకొవాలన్నారు. దేశ వ్యాప్తంగా 33 కోట్ల కూలీల హక్కులను కాల రాస్తున్న బిజెపికి వ్యతిరేకంగా కూలీలు ఉద్యమించి తమ హక్కులను కాపాడుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సరిత మధుసూదన్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ కైలాస్, డి బిఎఫ్ మండల అధ్యక్షులు బ్యాగరీ చంద్రం, ఉపాధి హామీ కూలీలు మహిళలు పాల్గొన్నారు.

# మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కు అభినందనల వెల్లువ




**కేసముద్రం, నేటిధాత్రి:** ఇటీవల ఎన్నికయిన కేసముద్రం మున్సిపాలిటీ నూతన మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమ–నాగేశ్వర్ రావు ను కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని స్టేషన్ కేసముద్రం . ఉప్పరపల్లి రోడ్ ప్రైమరీ స్కూల్ ముందు మెయిన్ రోడ్డులో లోని పెద్దలు బానోతు బిక్షపతి కందుకూరి రవీంద్ర చారి ఎండి సలీం అడప మురళి బెతు కృష్ణమూర్తి కుమార్ ప్రైమరీ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు దేవ్ సింగ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. కేసముద్రం మున్సిపాలిటీ ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలని, ప్రభుత్వ చొరవ తో ఇంకా మరిన్నీ నిధులు కేసముద్రం కు కేటాయించేలా చూడాలని వైస్ చైర్ పర్సన్ ని కోరుతూ, ఇంకా తమ ప్రాంతంలో గల వివిధ సమస్యలను పరిష్కరించాలని వారికి విన్నవించడం జరిగింది

# అన్ని మతాల సారం ఒక్కటే..





ఘనంగా 'అలియా ఇవాద్ మసీద్' ప్రారంభోత్సవం

మత సామరస్యాన్ని గౌరవించడం మన కర్తవ్యం

**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్: పట్టణంలోని ఆదర్శ్ నగర్లో నూత నంగా నిర్మించిన ఆలియా జవాద్ మస్జిద్ ప్రారంభోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, మాజీ మంత్రి మరియు జహీరాబాద్ కాంగ్రెస్ ఇంచార్జ్ డా. ఏ. చంద్రశేఖర్, ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్, మరియు మున్సిపల్ చైర్మన్ మొహ్మద్ యూనుస్ హాజరయ్యారు. ముఖ్య అతిథులు మస్జీ దీన్ను ప్రారంభించి, ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆధ్యాత్మిక కేంద్రాలు సమాజంలో శాంతిని, సోద రభావాన్ని పెంపొందిస్తాయని కొనియాడారు. అన్ని మతాలను గౌర విస్తూ సోదరా భావం తో ముందుకు వెళ్లాలని, అన్ని మతాలసారం ఒక్కటే అని అన్నారు. మస్జీద్ నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరినీ షబ్బీర్ అలీ అభినందించారు. జహీరాబాద్ ప్రాంత అభివృద్ధికి, మైనా రిటీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలియా జవాద్ మస్జిద్ కమిటీ అధ్యక్షులు జేజే మీర్ జవీర్అలీ, కమిటీ సభ్యులు, స్థానిక ముస్లిం సోదరులు మరియు పెద్ద సంఖ్యలో మత పెద్దలు పాల్గొన్నారు.

# మహా శివరాత్రి వేడుకలను విజయవంతంగా నిర్వహించిన గ్రామ పంచాయతీ కార్యదర్శి




**జహీరాబాద్, నేటిధాత్రి:** ఝరాసంగం గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడానికి గ్రామ పంచాయతీ కార్యదర్శి వీరన్న పటేల్ చేసిన ప్రయత్నాలను ఈ వచనం వివరిస్తుంది.హాఆలయ ప్రాంగణంలోని రోజువారీ శుభ్రపరచడాన్ని ఆయన స్వయంగా పర్యవేక్షించారు మరియు ఏవైనా సమస్యలను వెంటనే పరిష్కరించారు.శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలకు గ్రామ పంచాయతీ కార్యదర్శి వీరన్న పటేల్ ఏర్పాట్లు సజావుగా నిర్వహించారు.ఆయన ఆలయ ప్రాంగణంలో పారిశుద్ధ్య కార్మికులతో రోజువారీ శుభ్రపరిచే కార్యకలాపాలను నిర్వహించారు.పండుగ సమయంలో తలెత్తే అన్ని చిన్న సమస్యలను ఆయన ముందుగానే పరిష్కరించారు.భక్తులకు మరియు ఆలయానికి సేవ చేసే అవకాశం లభించినందుకు పటేల్ సంతోషం వ్యక్తం చేశారు.

# జహీరాబాద్ మున్సిపల్ పీఠం కాంగ్రెస్ కైవసం

పట్టణాభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని నిరూపించిన ప్రజలు



**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్, కాంగ్రెస్ పార్టీతోనే పట్టణాభివృద్ధి సాధ్యమని నమ్మి, మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కట్టబెట్టిన జహీరాబాద్ పట్టణ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యఁన్. గిరిధర్‌రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సిద్ధం ఉజ్వల్‌రెడ్డి గార్లు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జహీరాబాద్ ప్రజలు ఇచ్చిన తీర్పు ప్రజాస్వామ్యానికి నిదర్శనమని,అభివృద్ధి, పారదర్శక పాలన కోసం ప్రజలు కాంగ్రెస్‌పై ఉంచిన నమ్మకానికి ఇది ప్రతీక అని పేర్కొన్నారు. ఈ ఎన్నికలకు పార్లమెంట్ ఇంచార్జిగా మంత్రివర్యులు అజారుద్దీన్, కో–ఆర్డినేటర్‌గా ఎపీ=జు×ూ చైర్మన్ మహమ్మద్ ఫహీమ్ ఖురేషి,పార్లమెంట్ సభ్యులు సురేష్‌కుమార్ శెట్కార్ మార్గదర్శకత్వంలో పక్కా ప్రణాళికతో ముందుకు సాగడం వల్లే మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకోగలిగామని వివరించారు.ఈ అద్భుత విజయానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చంద్రశేఖర్,మాజీ టిజిఐడిసి చైర్మన్ మహ్మద్.తన్వీర్,సిడిసి చైర్మన్,ఆత్మకమిటి చైర్మన్ గార్లకి మరియు పట్టణడమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,సీనియర్ నాయకులకు,యూత్ కాంగ్రెస్ నాయకులకు జహీరాబాద్ పట్టణ ప్రజల తరపున,పార్టీ కార్యకర్తల తరపున వారు కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వం నుండి పూర్తి సహాయ సహకారాలు అందిస్తూ, పట్టణంలో మౌలిక సదుపాయాల విస్తరణ, సమగ్ర అభివృద్ధి, దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్‌లు సమర్థవంతంగా పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, ప్రతి వర్గానికి అందుబాటులో ఉంటూ విశ్వసనీయమైన పాలనను అందిస్తామని, జహీరాబాద్ పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వారు హామీ ఇచ్చారు

# పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

▶▶ ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధతో విద్యార్థుల ప్రతిభను వెలికి తీయాలి

▶▶ న్యూట్రిషన్ లపై పిల్లలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలి





**మహబూబాబాద్, నేటిధాత్రి:** బుధవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మహబూబాబాద్ మండలం పర్వతగిరి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, కురవి మండలం నేరేడ జడ్.పి.హెచ్.ఎస్ లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు, ఈ సందర్భంగా పిల్లలకు అందిస్తున్న విద్య బోధనలను స్వయంగా పరిశీలించారు, నూతన టెక్నాలజీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ తరగతుల ద్వారా విద్యా బోధనలు అందించాలని, రానున్న పదవ తరగతి పరీక్షల్లో అన్ని విద్యాసంస్థలలో ఉత్తమ ఫలితాలు సాధించడం కోసం ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యార్థిని విద్యార్థుల యొక్క ప్రతిభను వెలికి తీయాలని సూచించారు, పిల్లలు, ఉపాధ్యాయుల హాజరు శాతం పక్కాగా ఉండే విధంగా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.నాణ్యమైన డైట్ మెనూ అమలు చేయాలని సూచించారు, హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్ లపై పిల్లలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని తెలిపారు,అంతకుముందు పాఠశాల ఆవరణంలోని కిచెన్ షెడ్ డైనింగ్ హాల్ మరుగుదొడ్లు తరగతి గదులు పరిశీలించారు, భోజనం సిద్ధం చేసే సిబ్బంది తగిన జాగ్రత్తలు వహిస్తూ ఉండాలని, విద్యార్థిని, విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని తెలిపారు,మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటన సమయంలో అన్ని సంక్షేమ వసతి గృహాలు, విద్యాసంస్థలను తనిఖీలు నిర్వహించాలనీ సూచించారు.

# అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి



జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, నేటిధాత్రి:** మంచిర్యాల జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.బుధవారం జిల్లాలోని చెన్నూర్‌హాహామండలంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణ పనులను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని,ఈ క్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు.చెన్నూర్ పట్టణంలో చేపట్టిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించారు.స్థానిక ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుందని,ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.అమృత్ 2.0 పథకం కింద పట్టణంలో చేపట్టి కొనసాగుతున్న నీటి ట్యాంకుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిహాహాచేసే విధంగా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల పరిశీలించి పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన భారత రాష్ట్ర సమితి నాయకులు కార్యకర్తలు



**ఏటూరునాగారం, నేటిధాత్రి:** బుట్టాయిగూడెం బిఆర్ఎస్ మండల నాయకుడు సునార్కాని కొమురయ్య తండ్రి సునార్కని బతకయ్య 80 వయసు గత వారం రోజుల క్రితం వృద్ధాప్యం అనారోగ్య కారణాలతో తుది శ్వాస విడిచారు వారి కుటుంబ సభ్యులను ఈరోజు పరామర్శించి ఆయన తండ్రి పెద్దకర్మ కోసం బియ్యం వంట సరుకులు అందజేసి వారి కుటుంబ సభ్యులకు భారత రాష్ట్రసమితి తరపున ప్రగాఢ సానుభూతిని విశ్వాసాన్ని తెలియజేసి వారు ఎక్కడ ఉన్నాఆత్మశాంతి చేకూరాలని దేవుని కృప ఉండాలని కోరుకుంటూఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కావేరి చిన్ని కృష్ణ గారు గ్రామా కమిటీ అధ్యక్షులు దేవర సుధాకర్ మావూరి వెంకటయ్య ఎస్సి సెల్ మండల అధ్యక్షులు సర్పంచ్ కాంటెస్టుడ్ కొండగుర్ల వెంకటయ్య జనగాం రవీందర్ మండల నాయకులు కుమ్మరీ నర్సింగరావు మండల నాయకులు బోసోలా విజయ్ మండల యూత్ నాయకులు జనగాం సత్యం మండల నాయకులు యూత్ నాయకులు దుర్గం రాజు జనగాం సీతయ్య ప్రజలు మరియు వాడ పెద్దలు అధిక సంఖ్యలోపాల్గొన్నారు...

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన జవ్వాజి హరీష్



**రామడుగు, నేటిధాత్రి:** ప్రజా సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని రామడుగు మండలం కేంద్రానికి సంబంధించిన చెక్కులను మండలంలోని రైతు వేదికలో చొప్పదండి నియోజకవర్గం శాసన సభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అక్షరాల పన్నెండు లక్షల ఎనభై మూడు వేల ఐదువందల రూపాయలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, తాజా మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. అవసరమైన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా తక్షణ సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు బొమ్మరవేణి తిరుపతి ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మనీష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పరశురాం గౌడ్, కట్ల శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్, చంద్రారెడ్డి, తడగొండ హన్మంతు, మాజీ సర్పంచ్ నర్సయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మేకల స్వామి, మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్, ఈశ్వర్, అరుణ్, అజయ్, బిట్టు రాంరెడ్డి, పోచయ్య, స్వామి, మల్లేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి ఉత్సవాలలో ఎమ్మెల్యే కలెక్టర్


**వనపర్తి, నేటిధాత్రి:** సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి ఉత్సవాలను బుధవారం వనపర్తి జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నాగవరం దగ్గర సేవా లాల్ బంజారా భవన్ లో సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు వనపర్తి జిల్లాలో తాండాల నుండి గిరిజనులు పాల్గొన్నారు ముందుగా సేవాలాల్ మహారాజ్, మేరమ యాడి దేవతకు మహాభోగ్ హోమం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, లంబాడి పూజారులు రాజ్ పవార్, బిక్యా నాయక్ తో కలిసి సాంప్రదాయ బద్ధంగా హోమంలో నెయ్యి కడావ్ ప్రసాదం వేసి నైవేద్యం సమర్పించారు. జిల్లాలోని సమస్త ప్రజలు ఆయురారోగ్యాలు, ధన ధాన్యాలతో వర్ధిల్లె విధంగా ఆశీర్వదించాలని మొక్కారు అనంతరం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ అందరికీ ఆదర్శప్రాయుడని, జీవ హింస చేయరాదనిఅబద్దం మాట్లాడవద్దుదొంగతనాలు చేయవద్దు,మాంసాహారం చేయవద్దని బోధించారని గుర్తు చేశారుబంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ చూపిన సన్మార్గాలు ప్రతి ఒక్కరికి ఆచరణీయమని అన్నారు ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ సేవాలాల్ 287వ జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారువనపర్తి నియోజకవర్గానికి రూ. 2.68 లక్షలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. దొర్నెన్నాలకి వ్యతిరేకంగా బ్రిటిష్ వారితో పోరాటం చేసిన యోధుడని అన్నారు.దొంగతనాలు చేయొద్దు, మాంసాహారం తినొద్దు అని బోధించారని గుర్తు చేశారుఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సీసీతారాం నాయక్ గిరిజన అభివృద్ధి అధికారి అధికారులు వనపర్తి మున్సిపల్ చైర్ పర్సన్ మిడిదొడ్డి మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్ మార్కెట్ యార్డు చైర్మన్ బీన్ శ్రీనివాస్ గౌడ్ శంకర్ నాయక్ , గిరిజన సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, గిరిజన ఉద్యోగులు, గిరిజన మహిళలు, విద్యార్థులు, యువత తదితరులు పాల్గొన్నారు



# అప్పయ్య పల్లి గ్రామంలో తనిఖీ చేసిన సర్పంచ

**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండలం అప్పయ్య పల్లి గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ సర్పంచి ఎలుక పెల్లి రమేష్ గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులు ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో పిల్లలకు అందవలసిన మెనూ ప్రకారం సక్రమంగా పెడుతున్నార లేదా అని తనిఖీ చేయడం జరిగింది తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదవారికి ఐదు లక్షల తో ఇందిరమ్మ ఇల్లు పనులు ఎంతవరకు అవుతున్నాయో గ్రామంలో తిరిగి తెలుసుకోవడం జరిగింది గ్రామంలో నర్సరీ చెట్లు పెంపకం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది అలాగే అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేయడం జరిగింది . మహిళలకు గర్భిణీ స్త్రీలకు అందవలసిన ప్రభుత్వం అందజేసే పోష్టిక ఆహారాన్ని సక్రమంగా అందిస్తున్నారా 18 సంవత్సరాల నిండిన ఆడపిల్లలకు అందిస్తున్న పోష్టికాహారం రిజిస్టర్ తనిఖీ చేయడం జరిగింది గ్రామంలో సమస్యలు తెలుసుకుంటూ అభివృద్ధి పనులు చేస్తున్న సర్పంచిని పలువురు నాయకులు గ్రామ ప్రజలు అభినందిస్తూ హర్ష వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రగిరి రాకేష్ కారోబార్ రాజు తదితరులు పాల్గొన్నారు







# లక్ష్మీ నరసింహ స్వామి విగ్రహ పునః ప్రతిష్ఠ

▸▸ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**భూపాలపల్లి, నేటిధాత్రి:** లక్ష్మీ నరసింహ స్వామి జాతర బ్రహ్మోత్సవాలు, విగ్రహ పునః ప్రతిష్ఠ కార్యక్రమానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.బుధవారం రేగొండ మండలం కొడవటంచలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్ తో కలిసి ఏర్పాట్లు పై పలు శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 18 నుండి 21 వరకు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి విగ్రహ పునః ప్రతిష్ఠ అలాగే ఈనెల 26 నుండి మార్చి 5 వ తేదీ వరకు జాతర బ్రహ్మోత్సవాలు నిర్వహణ జరుగుతుందని తెలిపారు. జాతర, బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు.ఈనెల 21వ తేదీన త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి వారితో పాటు శాసన సభ స్పీకర్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యే లు ఇతర వీఐపీ లు స్వామి వారి దర్శనార్థం కొడవటంచ రానున్నారని అన్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది సుమారు 12 కోట్ల రూపాయలతో కొడవటంచ ఆలయం పునర్నిర్మాణం చేపట్టడం జరిగిందని కాబట్టి భక్తుల సౌకర్యార్థం త్రాగు నీరు, మరుగుదొడ్లు, నిరంతర విద్యుత్ సరఫరా, అందించాలని తెలిపారు.తాత్కాలిక బస్టాండ్ ఏర్పాటు తో పాటు చుట్టుపక్కల జిల్లాల నుండి ఆర్టీసీ బస్సు సర్వీసులు నడపాలని సూచించారు.ఆలయ ఆవరణలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ సైతం అందుబాటులో ఉంచాలనిసూచించారు. అగ్నిమాపక శాఖ ద్వారా అగ్నిమాపక వాహనాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. కొడవటంచను కలుపుకొని ఉన్న ప్రధాన రహదారులకు ఇరువైపుల పిచ్చి మొక్కలు, ముళ్ళ పొదలు తొలగించాలని సూచించారు. వీఐపీలు, ఇతర ప్రైవేట్ వాహనాల పార్కింగ్ కోసం పార్కింగ్ స్థలాలను గుర్తించి సూచిక బోర్డు లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రతి రోజు అన్నదాన కార్యక్రమాలు ఉంటాయని, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన తెలిపారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ కొడవటంచ ఆలయం పునర్నిర్మాణం విగ్రహ పునః ప్రతిష్ఠ, జాతర బ్రహ్మోత్సవాలు సందర్భంగా అధికారులు అంకిత భావంతో విధులు నిర్వహించాలని తెలిపారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి జాతరను విజయవంతం చేయాలని స్పష్టంచేశారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో అధికారులు విధులు నిర్వహణకు అందుబాటులో ఉండాలని ఆయన స్పష్టం చేశారు.ఎస్పీ సంకీర్త్ మాట్లాడుతూజాతర బ్రహ్మోత్సవాలు , పునః ప్రతిష్ఠ కార్యక్రమాలకు పటిష్ఠ బందోబస్త్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. వీఐపీల కోసం ప్రత్యేక పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేస్తామని జాతర కు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పోలీసు శాఖ తరుపున అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.అనంతరం మేళ తాళాలతో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్ పునర్నిర్మాణం జరిపిన ఆలయం వద్ద గుమ్మడికాయ కొట్టి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆలయ కమిటీ చైర్మన్ సంపత్ రావు పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలతో విద్యార్థులకు మానసిక ఉత్తేజం

## శ్రీ చైతన్య టెక్నో స్కూల్ గ్రౌండ్ జోనల్ స్పోర్ట్స్ మీట్



**మంచిర్యాల, నేటిధాత్రి:** మంచిర్యాల జిల్లా మందమర్రి సింగరేణి మైదానంలో తెలంగాణ శ్రీ చైతన్య పాఠశాలల జోనల్ క్రీడాపోటీలు అట్టహాసంగా జరిగాయి. ఈ క్రీడా పోటీల్లో మంచిర్యాల, బెల్లంపల్లి, మందమర్రి, లక్సెట్టిపేట, గోదావరిఖని, కాగజ్నగర్ జట్ల విద్యార్థులు సుమారు 800 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగరేణి మందమర్రి జీఎం రాధాకృష్ణ, డిప్యూటీ జీఎం అశోక్,మండల విద్యాధికారి రమేష్ రాథోడ్ హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభంలో నృత్యాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. జీఎం రాధా కృష్ణ ముందుగా క్రీడా పతాకాన్ని ఎగురవేశారు. అదేవిధంగా అన్ని బృందాల నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ..క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యాన్ని పెంపొందిస్తాయని, తోటి వారితో స్నేహభావంతో మెలగడం,నాయకత్వ లక్షణాలు, ఎదుటివారికి సహాయ సహకారాలు అందించడం,ఐక్యంగా ముందుకు సాగడం వంటి లక్షణాలు క్రీడల ద్వారా అలవాటు అవుతాయి. విద్యతో పాటు విద్యార్థుల మానసిక ఉల్లాసం కోసం క్రీడలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో విజేతలను చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్,డైరెక్టర్ శ్రీవిద్య అభినందించారు. శ్రీ చైతన్య స్కూల్ డివిజనల్ మేనేజర్ సదాశివరెడ్డి,మంచిర్యాల అసిస్టెంట్ జనరల్ మేనేజర్ అరవింద్ రెడ్డి,కరీంనగర్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎం.రాజు,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# రంజాన్ మాసంలో ముస్లీం లకు ఇబ్బందులు తలెత్తకుండా కృషి చేస్తా.పలు మస్జిద్ ల సందర్శన.

**కల్వకుర్తి, నేటిధాత్రి:** పవిత్ర రంజాన్ ఉపవాస మాసంలో ముస్లీంలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని మస్జిద్ లలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించడానికి కృషి చేస్తానని మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని అన్ని మస్జిద్ ల కమిటీ సభ్యులతో కలిసి మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్,వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్,లతో వివిధ వార్డుల కౌన్సిలర్లు మస్జిద్ లను సందర్శించి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ ఉపవాస మాస నేటి నుంచి ప్రారంభమవుతున్న సందర్భంగా ముస్లీంలకు పూర్తిస్థాయిలో సహకరిస్తానని తెలిపారు. రంజాన్ మాసంలో మస్జిద్ ల వద్ద ఎలాంటి ఇబ్బందులు ఉన్న తన దృష్టికి తేవాలని వెంటనే వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్ పర్సన్ వెంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,మున్సిపాలిటీ కౌన్సిలర్లు నాజియా మక్బూల్,షేక్ ఏజాస్,మబ్బు రామరాజు,రాజేష్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రమాకాంత్ రెడ్డి, సయ్యద్ మసూద్,ముస్లీం మైనార్టీ నాయకులు సాబేర్,విక్కీ, యాహియాఖాన్,ముక్తార్ధర్,అబ్దుల్ ఖాదర్,ముజీబ్,సాలం, అఖిల్,సోహెల్,అబ్బు, యూసుఫ్,తదితరులు ఉన్నారు.





# భౌతిక రసాయన శాస్త్ర ప్రతిభ పరీక్ష



**నిజాంపేట, నేటిధాత్రి:** నిజాంపేట మండల స్థాయిలో భౌతిక రసాయన శాస్త్ర ప్రతిభ పరీక్షను ఫోరం ఫర్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని నిజాంపేట్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బండి మహేందర్ తెలిపారు. ఈ ప్రతిభ పరీక్షలో రాంపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థి ధనేష్ ప్రథమ స్థానం, నార్లాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థిని శ్రీవర్షిని రెండవ స్థానం, రాంపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థి యశ్వంత్ కుమార్ మూడో స్థానంలో నిలిచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించడంతోపాటు గైడ్ టీచర్లు అర్జున్, నాగలక్ష్మి సేవలను ఫోరం ప్రతినిధులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫోరం ప్రతినిధులు రామ్మోహన్, ప్రదీప్ కుమార్, సంతోష్, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరు కి జైలు శిక్ష, ఫైన్.

**కల్వకుర్తి, నేటిధాత్రి:**

కల్వకుర్తిలో బుధవారం జరిగిన డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలో దొరికిన వారిని ఎస్సై మాధవరెడ్డి కోర్టుకు హాజరపరచగా 1 ఒక్కరికీ రూ.1000 ఫైన్ సోషల్ సర్వీస్. బీరగళ్ల బాలయ్య S/o బిచయ్య . Age. 49 yers. Occ: అగ్రికల్చర్ R/o ఆలేరు గ్రామం . తెల్కపల్లి మండలం. నాగర్ కర్నూల్ జిల్లా. 3days(72hrs)జైలు మరియు రూ. 600 ఫైన్. అంతారం కుర్మయ్య s/o లక్ష్మయ్య Age. 26 yers. Occ. డ్రైవర్. R/o సుద్దకల్ గ్రామం. కల్వకుర్తి మండల్. నాగర్ కర్నూల్ జిల్లా. గ 1 day (24 hrs) జైలుశిక్ష రూ.600/-ఫైన్. జూనియర్ సివిల్ జడ్జి మేడం కావ్య జాడ వేశారాని ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు.



# సర్పంచ్ని శాలువాతో సన్మానించిన గ్రామస్తులు

**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండలం మాధవరావుపల్లి గ్రామంలో భూలక్ష్మి మహాలక్ష్మి బొడ్రాయి తిరుగు సంవత్సర నైవేద్యం చేయగా వేడుకలకు హాజరైన గణపురం బిఆర్ఎస్ గణపురం మండల్ పార్టీ ప్రెసిడెంట్ మోతే కరుణాకర్ రెడ్డి నగరంపల్లి సర్పంచ్ కొడారి హైమావతి ధనంజయ్ వారిని చాలువాతో సత్కరించిన గ్రామస్తులు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కనకరాజు లక్ష్మణరావు చిత్తారి మహేందర్ మరాటి విక్రమ్ నిమ్మల వేణు చెవురాజు చిత్తర అశోక్ వర్కోల్ కుమార్ ప్రభాకర్ రెడ్డి పబ్బ కుమారస్వామి చిత్తారి శ్రీకాంత్ ప్రశాంత్ జిట్టవేణి సదయ్య భూషణ్ చెవ్వ సంపత్ గాజుల మొగిలి అంజయ్య ప్రజ్ఞాపురం ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు



# దేవాదుల ప్యాకేజ్ కెనాల్ ను వెంటనే పూర్తి చేయాలి



## తెలంగాణ రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి ఈర్ల పైడి డిమాండ్

**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట డివిజన్ పరిధిలో నిర్మాణం చేపట్టిన దేవాదుల ప్యాకేజ్ ఎల్ఎంసి డీసీ 3 కెనాల్ ను వెంటనే పూర్తి చేయాలని తెలంగాణ రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి ఈర్ల పైడి డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో నర్సంపేట మండలం ఇటికలపల్లి శివారులో గల ఎల్ఎంసి డీసీ 3 కెనాల్ ను సందర్శించారు. సంఘం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ ఎల్ఎంసి డీసీ 3 కెనాల్ నల్లబెల్లి మండలం గొల్లపల్లె గ్రామం నుండి దామరచెరువు వరకు నిర్మాణం చేయాలి. గత ఆరు సంవత్సరాల క్రితమే ఈ కెనాల్ కు సంబంధించిన ల్యాండ్ ఆక్వేషన్ చేయడం జరిగిందని..ఐనప్పటికీ సంబంధిత మేఘ కంపెనీ కాంట్రాక్టర్ మధ్యలోనే అసంపూర్తిగా పనులు వదిలి వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కెనాల్ నిర్మాణం పూర్తిచేస్తే సుమారు 2000 ఎకరాలకు నీరు అందుతుందని.. ఈ కెనాల్ నిర్మాణం పూర్తి చేయకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత ఏఈ కెనాల్ నిర్మాణం చేపట్టాలని కోరామని చెప్పారు. నిర్మాణం పట్ల ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి మేఘ కంపెనీ కాంట్రాక్టర్ పై ఒత్తిడితెచ్చి నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇటుకాలపల్లి పదవ వార్డ్ మెంబర్ లింగదారి శంకర్,నూకలమర్రి సదానందం,మహేందర్,భూసాని జితేందర్,గొర్రె శివ కృష్ణ ,గొర్రె స్వామి,ఎంబడి స్వామి రైతులు పాల్గొన్నారు.

# చెడిపోయిన మోటర్.. పట్టించుకోని పాలకవర్గం

**నిజాంపేట, నేటిధాత్రి:** మండల కేంద్రంలోని దళితవాడలో బోరు మోటార్ పాడై నెల రోజులు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. మిషన్ భగీరథ నీరు తప్ప ఇతర నీటి వనరులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీ పాలకవర్గం, అధికారులు తక్షణమే స్పందించి కొత్త మోటార్ బిగించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.



# తాహ సిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన గ్రూప్ 1 అధికారులు

**నిజాంపేట, నేటిధాత్రి:**

నిజాంపేట మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయాన్ని బుధవారం గ్రూప్ 1 అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ ట్రైనీ అధికారుల శిక్షణ అనంతరం ఉద్యోగ బాధ్యతలలో అవినీతి తావు లేకుండా సుపరిపాలన అందించాలని పారదర్శకంగా, జవాబుదారీగా,ఉద్యోగం చేసినప్పుడే ప్రజల్లో గుర్తింపు వస్తుందన్నారు. దేశంలో గ్రామీణ వ్యవస్థ చాలా పెద్దదని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అభివృద్ధి దేశ అభివృద్ధి అన్నారు. సేవల్లో తమ చుట్టూ ఉన్న వండలను ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజిరెడ్డి ఆర్ఐ ప్రీతి, తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ ఇసుక దందాకు అడ్డాగా మారిన రాఘవరెడ్డి పేట

▸▸ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ

▸▸ఒక పర్మిట్ తో రోజంతా ఇసుక రవాణా

**భూపాలపల్లి, నేటిధాత్రి:** అక్రమ ఇసుక దందాకు రాఘవరెడ్డి పేట గ్రామం అడ్డాగా మారిందని ఈ దందాను అరికట్టాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాఘవరెడ్డి పేట చలివాగు నుండి అక్రమ ఇసుక దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొన సాగుతుందని, స్పందించాల్సిన అధికారులు నిమ్మకునిరేత్తినట్లు వ్యవహరిస్తున్నారని, ఒక పర్మిట్ తో పదుల సంఖ్యలో ట్రాక్టర్ ల ద్వారా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని,ఈ దందా ఇలాగే కొనసాగితే





భూగర్భ జలాలు అడుగంటి పోయి చలివాగు పరివాహక ప్రాంత రైతులకు సాగు నీరు, తాగు నీరుకు ఇబ్బంది తలెత్తుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా అధికారులు స్పందించి అక్రమ ఇసుక దందాను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు..

# అభివృద్ధి చేస్తే అడ్రస్ ఎందుకు గల్లంతాయే..

- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్, వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం
- రాజకీయ అనిశ్చితి తట్టుకోలేక స్వంత గూటికి చేరి ప్రవచనాలు పలికితే నమ్మేదెవరు
- గెస్ట్ హౌజ్లు సేవ కోసమే అయితే బీఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యేలందరికి ఉన్నాయా..?
- నీ రాజకీయ వ్యాపారం తట్టుకోలేకే నియోజకవర్గం నుండి ప్రజలు తరిమేసిన్రు
- నీ స్వార్ధ రాజకీయాలకు వర్ధన్నపేట బలయ్యేందుకు సిద్ధంగా లేదు అరూరి
- ఓటమి తట్టుకోలేక నువు చేస్తున్న వ్యాఖ్యలు ప్రజలు పట్టించుకోరు
- మండలానికో గెస్ట్ హౌజ్ పేర సెటిల్మెంట్లు చేసింది నువ్వు కాదా..?
- స్వతహాగా వ్యాపారస్తునివి కాబట్టే రాజకీయాన్ని వ్యాపారం చేశావ్
- నియోకవర్గ ప్రజలకు రాజకీయ వ్యాపరస్తులు అవసరం లేదు



**వర్ధన్నపేట, నేటిధాత్రి:** సంక్షేమం. ఉద్యోగాల పేర నమ్మించి 10 ఏండ్లు అధికారం ఎలగబెట్టిన అరూరి రమేష్ నియోజకవర్గంలో ఎలగబెట్టిందెందో ప్రజలకు చెప్పకుని ఆశీర్వాదం పొందే సత్తా లేక నిత్యం ప్రజల మధ్య సామాన్యుల ఇంటి బిడ్డగా గడగడపకు సంక్షేమ పథకాలను తీసుకెళుతున్న ప్రజా నాయకుడు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుపై వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని యువజన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్, వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే నాగరాజుపై మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ చేసిన వ్యాఖ్యలపై కుల్ల యాకాంతం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రకటనలో యాకాంతం. మాట్లాడుతూ ఇంత చేశాం అంత చేశాం అని మీడియా ముందు గప్పాలు కొట్టడం అరూరి రమేష్ కు వెన్నతో పెట్టిన విద్యే అయినా మీ విద్యను ఇంకా వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలు నమ్మేందుకు సిద్ధంగా లేరని అన్నారు. ఇంకా మాటల గారడి ప్రదర్శించి ఆక్రమ సొమ్మును వెదజల్లి అధికారాన్ని పొందాలని చూస్తే రాజకీయంగా ఇంకా పాతాలానికి తొక్కేందుకు వర్ధన్నపేట ప్రజలు, కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉంటుందనే విషయాన్ని మరిచిపోవద్దని యాకాంతం హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ, నియోజకవర్గ ఎమ్మెల్యే నాగరాజు రెండేళ్ల పాలనలో నియోజకవర్గంలో ఏం చేశారని అరూరి రమేష్ మాట్లాడడానికి సిగ్గుండాలని కళ్లముందే సామాన్యుల సంక్షేమం కనబడుతున్నా బీ.ఆర్.ఎస్ పార్టీని వచ్చిన ప్రతి ఎన్నికల్లో బొందబెడుతున్నా ఇంకా దిగజారుడు వ్యాఖ్యలు చేయడం వారి కుట్ర రాజకీయాలకు చక్కని ఉదాహరణగా కనిపిస్తున్నదని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఎన్నికల్లో ఇచ్చిన ఒక్కో హామీని నేరవేరుస్తూ వస్తున్న క్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటినుండి నేటి వరకు వచ్చిన ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని నిండు మనసుతో ఆశీర్వదిస్తూ ప్రజాపాలనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నప్పటికి బీఆర్ఎస్ నాయకులు కళ్లున్న గుడ్డివాళ్లలా వ్యవహరించడం వారి రాజకీయ మరుగుజ్జుతనానికి నిదర్శనమన్నారు. నియోజకవర్గంలో సామాన్యులకు అవసరమైన రేషన్ కార్డులు అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదే ఇచ్చి సామాన్యుల కడుపు నింపేలా 3 కోట్ల మందికి పైగా సన్నబియ్యం పంపిణీ చేస్తూ చరిత్ర తిరగాసిందన్నారు. అంతేగాక సామాన్యుల చిరకాల కోరిక అయిన డబుల్ బెడ్రూం పక్కా ఇళ్లను ఏలాంటి బేషజాలు లేకుండా ప్రతి నియోజకవర్గానికి 3 వేల ఇండ్లను మంజూరు చేసి బిల్లులు సక్రమంగా అందిస్తూ ఇళ్ల నిర్మాణాలను సాఫీగా సాగిస్తున్న విషయాన్ని అరూరి తెలుసుకోవాలన్నారు. 10 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో నియోజకవర్గంలో సంక్షేమమే చేసినట్టైతే అరూరి రమేష్ దమ్ముంటే ఎంతమంది బీదలకు డబుల్ బెడ్రూం ఇళ్లను ఇచ్చారో -చెప్పాలని యాకాంతం ఎద్దేవా చేశారు. వివాహమై ఏండ్లు గడిచిన సామాన్యులకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వని అరూరి బీదలకు సంక్షేమం చేశానని చెప్పుకోవడం ఆయన నీతిమాలిన రాజకీయాలకు నిదర్శమని అన్నారు. అడ్డగోలు మాటలు చెప్పి అధికారం 10 ఏండ్లు చేలాయించిన అరూరి రమేష్ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల పేర వ్యాపారం చేసింది నిజం కాదా..? ఎమ్మెల్యే ముసుగులో వ్యాపారం చేస్తూ భూ దందాలు, కష్టాలు, రియల్ ఎస్టేట్ వ్యాపారాలను సాగించి వందల కోట్ల రూపాయల ఆక్రమంగా సంపాదించింది. నిజం కాదా..? ప్రజలకు సేవ చేసే నాయకుడు ప్రజల్లో ఉండాలే తప్ప మండలానికో ఫాం హౌజ్ కట్టుకుని అందులో రాజకీయ సెటిల్ మెంట్లు చేయడమే గాక ఎన్నికల ముందు ఇంటింటికి తిరిగి చెక్కులు పంపిణీ చేసే ఆరూరి రమేష్ ఎన్నికలు ఆయ్యాక ఫాంహౌజ్లకు పిలిచి నీ వక్రబుద్ధి చూపింది గాక ఇంకా ప్రజల కోసమే ఫాం హౌజ్లు కట్టుకున్నానని చెప్పడానికి సిగ్గు లేదా అని యాకాంతం ఆగ్రహం వ్యక్తం చేశారు. అరూరి రమేష్ ఇప్పటికైనా ప్రజల నాడిని తెలుసుకుని నీ రాజకీయాలు, నీ పార్టీ రాజకీయాలు చేసుకోకుండా కాంగ్రెస్ పార్టీ, ఎమ్మెల్యే నాగరాజు పై పిచ్చి మాటలు మాట్లాడితే నియోజకవర్గంలో కనీసం తిరగకుండా ప్రజలే తిరగబడడం ఖాయం, తగిన బుద్ధి చెప్పడం తథ్యం అని యాకాంతం హెచ్చరించారు.

# దర్గాలో మొక్కులు తీర్చుకున్న జాఫర్ రిజ్వి



**పరకాల,నేటిధాత్రి:** మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు జాఫర్ రిజ్వి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. పట్టణంలోని ఆబాది ఖబ్రస్తాన్లో ఉన్న మహిమాపరుడైన హాజ్రత్ బిస్మిల్లా షా ఖాద్రి దర్గాను సందర్శించి మొక్కు తీర్చుకున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అందించిన మద్దతుకు కృతజ్ఞతలు తెలిపారు. పట్టణ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని పేర్కొన్నారు.

# టిడబ్ల్యూజేఎఫ్ అక్రిడేషన్ కమిటీ సభ్యుడి ఎన్నిక



**మంచిర్యాల, నేటిధాత్రి:** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) యూనియన్ కు చెందిన అక్రిడేషన్ కమిటీ సభ్యుడిగా కామెర వెంకటస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు మిట్టపల్లి మధు అధ్యక్షతన బుధవారం నిర్వహించిన సమావేశంలో యూనియన్ సభ్యులు పాల్గొని వెంకటస్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు మిట్టపల్లి మధు మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన సభ్యుడు తన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించి, ప్రతి టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ సభ్యునికి అండగా నిలవాలని ఆకాంక్షించారు. అక్రిడేషన్ కమిటీ సభ్యుడిగా ఎన్నికైన సందర్భంగా పలువురు యూనియన్ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు. కొత్త బాధ్యతలతో ముందుకు సాగుతూ యూనియన్ బలోపేతానికి కృషి చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల హక్కులు, వెల్ఫేర్ చర్యలు, అక్రిడేషన్ ప్రక్రియ పారదర్శకతపై అభ్యర్థులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ ఎన్నిక ద్వారా కొత్త కమిటీ సభ్యుడు అక్రిడేషన్ వ్యవస్థను బలోపేతం చేసి జర్నలిస్టులకు మరింత సహకారం అందిస్తారని యూనియన్ సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# వైఎస్ఆర్ సీపీ సోషల్ మీడియా అధ్యక్షుడు చరణ్ తేజ అనారోగ్యంతో మృతి...

- మాజీ ఎమ్మెల్యే డా, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి....
- చరణ్ తేజ మరణం పార్టీకి, తమ కుటుంబానికి తీరని లోటు..
- ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నాం..



**చంద్రగిరి, నేటిధాత్రి:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విభాగం తరపున తిరుపతి రూరల్ మండలం అధ్యక్షునిగా సేవలు అందించే చరణ్‌తేజ అనారోగ్యంతో బుధవారం మరణించారు. గత నాలుగు రోజుల క్రితం స్విమ్స్ ఆసుపత్రిలో చేరిన చరణ్ తేజను రాష్ట్ర ప్రభుత్వ మాజీ విప్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చంద్రగిరి నియోజకవర్గం పార్టీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, విద్యార్థి విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలు పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయనకు మెరుగైన వైద్యం అందించి త్వరగా కోలుకునేలా చేయాలని అక్కడి వైద్యులను కోరారు. అయితే బుధవారం ఉదయం అకస్మాత్తుగా చరణ్ తేజ పరిస్థితి విషయమించడం, ఆ తరువాత కొంత సేపటికే ఆయన మరణించడం జరిగింది. చరణ్ తేజ మరణించినట్టు తెలుసుకున్న చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డితో పాటు చెవిరెడ్డి కుటుంబీకులు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. చరణ్ తేజ మరణం తన మనసును కలచివేస్తోందని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆవేదన చెందగా ఆయన మరణం తమకు తీరని లోటు అంటు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. తన పట్ల ఎంతో అభిమానం చూపించే చరణ్ తేజను కాపాడుకునేందుకు తపన పడ్డ చెవిరెడ్డి మృత్యువు అతనిని వెంటబెట్టుకుని వెళ్లడంతో తీవ్ర ఆవేదనకు గురై సంతాపం వ్యక్తం చేస్తూ అతని పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. తిరుపతి రూరల్ మండలం పుదిపట్ల అరుందతివాడకు చెందిన సి. చరణ్‌తేజ గత నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో స్విమ్స్ ఆసుపత్రిలో చేరారు. ఆ విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వ మాజీ విప్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఆయన తనయులు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డిలు హుటాహుటిన స్విమ్స్‌కు చేరుకుని ఆయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యుల ద్వారా అడగి తెలుసుకున్నారు. అనంతరం మెరుగైన వైద్యం అందించాలని కోరారు. వైద్యులు అందించే చికిత్సకు క్రమంగా కోలుకుంటున్న చరణ్‌తేజ ఆరోగ్యం బుధవారం ఉదయం ఒక్కసారిగా విషమించింది. వైద్యులు చికిత్స అందించేందుకు ఎంత ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. చరణ్‌తేజ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని పార్టీలోని నేతలు, కార్యకర్తలు ప్రార్థించారు.

# ఆకాశంలో నెలవంక దర్శనం.. రేపటి నుంచే రంజాన్

**జహీరాబాద్, నేటిధాత్రి:**

ప్రపంచవ్యాప్తంగా ముస్లింలకు అత్యంత పవిత్రమైన రంజాన్ మాసం ఫిబ్రవరి 18 గురువారం నుంచి ప్రారంభం కానుంది. సౌదీ అరేబియాలో నెలవంక కనిపించినట్లు మతపెద్దలు తెలిపారు. అయితే రంజాన్ మాసం దాదాపు 31 ఏళ్ల తర్వాత ఫిబ్రవరిలో ప్రారంభం కాబోతోంది. గతంలో 1995 ఫిబ్రవరి 1వ తేదీన రంజాన్ మాసం మొదలైంది. అప్పటి నుంచి ఇప్పుడే మళ్లీ ఫిబ్రవరిలో రంజాన్ మాసం ప్రారంభం కావడం విశేషం. మరోవైపు రంజాన్ నేపథ్యంలో ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో ముస్లిం ఉద్యోగుల పనివేళల్లో వెసులుబాటును ప్రభుత్వాలు కల్పించిన విషయం తెలిసిందే. ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు అత్యంత పవిత్ర పండుగా భావించే రంజాన్ మాసం రేపటి నుంచి ప్రారంభం కానుంది. పవిత్ర మక్కా మసీదు నెలకున్న సౌదీ అరేబియాలో నెలవంక దర్శనం ఇవ్వడంతో రేపటి నుంచి అధికారికంగా రంజాన్ మాసం ప్రారంభం అవుతుందని ప్రకటించారు.




అలాగే సౌదీ సుప్రీం కోర్టు కూడా రంజాన్ ప్రారంభాన్ని ధృవీకరించింది. భారత్ లో సౌదీ ప్రకటనను అనుసరిస్తారు కాబట్టి ఇక్కడ కూడా రంజాన్ మాసం ప్రారంభం అయినట్టుగా భావించవచ్చు. ఇక రంజాన్ మాసం ప్రారంభం కావడంతో ముస్లిం సోదరులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటున్నారు.

# మదనపల్లి ఘటన నేపథ్యం గంజాయి ప్రభావమే...

- రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో కమిషన్ ఏర్పాటు చేసి డ్రగ్స్ ను అరికట్టాలి..
- మాజీ పార్లమెంటు సభ్యులు పెనుమల్లి మధు...



**తిరుపతి, నేటిధాత్రి:** ఏడు ,సంవత్సాల పసిపాపపై అత్యాచారం జరిపి, దారుణంగా హత్య చేసిన ఘటనలో నిందితుడు డ్రగ్స్ స్వీకరించి ఉన్నారన్న వార్త తీవ్ర ఆందోళన కలిగిస్తున్నదని సిపిఎం మాజీ రాజ్యసభ సభ్యులు పెనుమల్లి మధు అన్నారు. తిరుపతి సిపిఎం కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో పెరిగిపోతున్న డ్రగ్ ప్రభావం గురించి ప్రజలు ఆందోళనతో ఉన్నారని, స్కూళ్లు, కళాశాలల వద్ద డ్రగ్స్ అమ్మకాలు పెరిగాయని వివరించారు. 7 ఏళ్ల పసిపాపను సైతం కన్ను మిన్ను కానకుండా అత్యాచారానికి పాల్పడడం వెనుక గంజాయి ప్రభావం ఉందని గుర్తు చేశారు. రాష్ట్రంలో గంజాయి, మాదకద్రవ్యాల కారణంగా హత్యలు, అత్యాచారాలు, దాడులు సంఖ్య పెరిగిందని ఆరోపించారు. డ్రగ్స్ మాఫియా తీవ్రతను అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణం పున్నయ్య కమిషన్ తరహాలో రిటైర్డ్ జడ్జితో కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కమిషన్ రాష్ట్రవ్యాప్తంగా పర్యటన చేయాలని మాదక ద్రవ్యాల తీవ్రతను గమనించి నిర్దిష్ట సూచనలు చేయడం ద్వారా ప్రభుత్వం చర్యలు తీసుకోవచ్చని అన్నారు. తాజాగా అనకాపల్లి పట్టణంలో 1000 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థమవుతుంది అన్నారు. విశాఖ జైలులో మాదకద్రవ్యాల నిందితులతో జైలు సామర్థ్యాన్ని మించి నిండిపోయిందని స్వయంగా జైలు సూపరిండెంట్ ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వాలు మారినా డ్రగ్ మాఫియా తీవ్రతలో మార్పు లేదు దీనికి కారణాలు వెలికి తీయాలి టన్నుల కొద్ది గంజాయి నిల్వలు దొరుకుపోతున్నాయి అంటే రాష్ట్రంలో నేరస్తుల ప్రభావం ఎలా ఉందో అర్థమవుతుందని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మీడియా సమావేశంలో సిపిఎం తిరుపతి జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, నేతలు కందారపు మురళి, టి.సుబ్రమణ్యం పాల్గొన్నారు...

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వీడ్కోలు సమావేశం



**వీణవంక, నేటిధాత్రి:** వీణవంక మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం రోజు ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు జూనియర్ విద్యార్థులు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు పలు సూచనలు చేశారు విద్యాబోధన బాగుందని ఉన్నత శిఖరాలకు ఎదుగడానికి ఇంటర్ విద్య కీలకమని వారు జూనియర్ విద్యార్థులకు చెప్పడం జరిగింది విద్యార్థులు అధ్యాపకులు చెప్పే ప్రతి విషయాన్ని గ్రహించి ఉన్నతమ మార్గం ఎంచుకోవాలని అన్నారు. ప్రిన్సిపాల్ శ్రీ కే రాజిరెడ్డి సభా అధ్యక్షత వహించి మాట్లాడుతూ... విద్యార్థికి ఇంటర్ విద్య కీలకమైనదని బాగా కష్టపడి చదివి తల్లిదండ్రులకు, గురువులకు కళాశాలకు మంచి పేరు ప్రతిష్ట ప్రఖ్యాత పొందాలని సమాజంలో ఉన్నతమైన స్థానంలో నిలవాలని జీవితంలో స్థిరపడాలని తెలిపారు. కళాశాల రిజల్ట్ తీసుకురావడంలో విద్యార్థులు ముందుండాలని



కళాశాల ఈ సంవత్సరశీ విద్యార్థులు పాస్ పర్సంటేజ్ పెంచాలని అన్నారు ముఖ్యఅతిథిగా హాజరైన వీణవంక గ్రామ సర్పంచ్ దాసరపు సరోజన రాజేంద్ర ప్రసాద్ మన గ్రామములో ఉన్నటువంటి కళాశాలను సద్వినియోగం చేసుకొని తల్లిదండ్రులు కన్న కలలని నిజం చేయండి మన ఊరు ప్రతిష్టను పెంచండి అని అన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి . మండలంలోని పలువురు ప్రధానోపాధ్యాయులకు విద్యార్థులకు మార్గదర్శ మార్గ దిశా నిర్దేశం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులి అశోక్ రెడ్డి ఎలబాక స్కూల్ ఉపాధ్యాయులు సత్యం బెతిగల్ జి శ్రీనివాస్ గన్ ముక్కుల మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు మరియు కళాశాల గ్రంథ పాలకుడు ఎన్ రామ్మోహన్ అధ్యాపకులు భాస్కర,శైలజ, శోభన్ బాబు, సుమలత, కరుణ, రవీందర్, స్వప్న లతోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బడంపేట రాచన్న స్వామి జాతర 22 నుంచి ప్రారంభం



**జహీరాబాద్, నేటిధాత్రి:** సంగారెడ్డి జిల్లా, జహీరాబాద్ నియోజకవర్గం, కోహీర్ మండలం, బడంపేటలో దేవాదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో రాచన్న స్వామి జాతర మహోత్సవం ఈనెల 22వ తేదీ నుండి ప్రారంభం కానుంది. ఈ జాతరలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించబడతాయి. ఉత్సవాల్లో మూడురోజుల పాటు స్వామివారికి ఉదయం 4 గంటల నుంచి రుద్రాభిషేకంతో ప్రారంభించి కుంకుమార్చన, మహా మంగళహారతి, ఇతర ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. రాచన్నస్వామి జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. జాతరకు వచ్చే భక్తుల కోసం అన్ని మౌలిక సదుపాయాలు కలదు. స్వామివారికి అన్న పూజలు నిర్వహించబడుతుంది. భక్తుల కోసం జహీరాబాద్-మనియార్‌పల్లి మధ్య దేవస్థానం వరకు ఆర్టీసీ బస్సులు నడుస్తాయి.

# విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రానించాలి



**కరాటే కిట్స్ అందించిన ప్రొద్దుటూరు గ్రామ వార్డు సభ్యులు నరేందర్ రెడ్డి, అనితరమేష్, మాధవ్, సింహంరాజు, తిరుపతి రెడ్డి**

**చేవెళ్ల, నేటిధాత్రి:** ప్రొద్దటూరు గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం ఆ గ్రామ వార్డు సభ్యులు విద్యార్థులకు కరాటే కిట్స్ అందజేశారు. 2వ వార్డు సభ్యులు ఏనుగు నరేందర్ రెడ్డి, 3వ వార్డు సభ్యులు నట్టల అనిత రమేష్, 6వ వార్డు సభ్యులు ఎంకెపల్లి మాధవ్,7వ వార్డు సభ్యులు బేగరి సింహంరాజు,10వ వార్డు సభ్యులు కవేలి తిరుపతి రెడ్డి కలిసి , కరాటే మాస్టర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వారి సొంత నిధులతో కరాటేకు అవసరమైన కిట్లని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రానించాలన్నారు. విద్యార్థులకు తమ వంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. విద్యార్థులు మాట్లాడుతూ కరాటే కిట్స్ అందించిన వార్డు మెంబెర్లకు ధన్యవాదాలు తెలియజేశారు. గ్రామానికి అన్ని రంగాల్లో మంచి పేరు తెస్తామన్నారు. వారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,మాజీ సర్పంచ్ ఏనుగు నర్సింహా రెడ్డి, పట్నం మోహనరెడ్డి,ఎంకెపల్లి మాణిక్యం,అల్లవాడ రజినీకాంత్ రెడ్డి,సుధాకర్ రెడ్డి, ఏనుగు మహేందర్రెడ్డి ,మన్నె మహేందర్,ప్రవీణ్,నగేష్,మహేందర్, శివ కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 15వ వార్డులో కేసీఆర్ జన్మదిన వేడుకలు

**15 వార్డులో ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు నూతన కౌన్సిలర్ శ్రీకర్ గౌడ్ కు సన్మానము**

**వనపర్తి, నేటిధాత్రి:**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు 15 వ వార్డులో ఘనంగా జరుపుకున్నారు ఈసందర్భంగా మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బండారు కృష్ణ బీ ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు పలస రమేష్ గౌడ్ కుమారుడు 23 వ వార్డు నుండి మున్సిపల్ కౌన్సిలర్ పలుస శ్రీకర్ గౌడ్ సన్మానం చేసి ఆయన చే కేక్ కటింగ్ చెయంచారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్



బండారు సుజాత కృష్ణ సురేందర్. ఇలియాస్. ఇంతియాజ్.రామ చందర్. ముంత మన్యం. వినయ్. ఉష. శ్రీలత. రేణుక. రాజేశ్వరి. వార్డు ప్రజలు పాల్గొన్నారు



# నేటిధాత్రి 9 NETI DHATHRI

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు

## ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

# ఆహ్వానం




పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్‌ని
"పాఠక దేవుళ్ళ కోసం " " శక్తి బ్రాడ్ కాస్టింగ్స్ " ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాము.

"నేటిధాత్రి" పత్రికను ఆదరించిన
విధంగానే "నేటిధాత్రి 9"
" యూట్యూబ్ ఛానల్ " కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999

## సంప్రదించవలసిన చిరునామా..

**Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03**
**Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034**


"నేటిధాత్రి" 21వ వసంతపు తోరణం

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"


"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "20 మైలు రాళ్ళు" దాటుకొని ముందుకు సాగుతూ, తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని, తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ
పత్రికా ప్రయాణం సాగిస్తూ "21 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.
"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ , సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....

మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999








# నా విజయ రహస్యం నువ్వే... చిరు ఎమోషనల్ పోస్ట్! నువ్వు లేకపోతే నేను లేను.. భార్య సురేఖకు మెగాస్టార్ చిరంజీవి ఎమోషనల్ బర్త్‌డే విషెస్



ప్రతి మగవాడి విజయం వెనుక ఓ స్త్రీ ఉంటుందని అంటారు. కొంతమంది జీవితంలో ఆమె తల్లి, మరికొంతమంది జీవితంలో ఆమె సోదరి అయితే... చాలామంది జీవితంలో మాత్రం భార్యే ఉంటుంది. మెగాస్టార్ చిరంజీవి సైతం అదే మాట చెబుతున్నారు. ఫిబ్రవరి 18 ఆయన భార్య సురేఖ పుట్టిన రోజు సందర్భంగా చిరంజీవి ఓ ఎమోషనల్ పోస్ట్‌ను సోషల్ మీడియాలో పెట్టారు.
భార్య సురేఖకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలను తెలియచేస్తూ ఆమె తన జీవితంలోకి అడుగుపెట్టిన నాటి సంఘటనలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా చిరంజీవి ఇలా తన మనసులో మాటను వ్యక్తం చేశారు. ‘1980 ఫిబ్రవరి 20న మనం వివాహ బంధంతో ఒక్కటైన రోజు నుంచి నువ్వు నా జీవితంలో అతి పెద్ద బలంగా నిలిచావు. ఈ రోజు నీ పుట్టినరోజును జరుపుకుంటూ, త్వరలో రాబోయే మన వివాహ వార్షికోత్సవాన్ని ముందుగానే ఆహ్వానిస్తూ నా హృదయం కృతజ్ఞతతో నిండిపోయింది. మన



కుటుంబానికి నువ్వే కేంద్ర బిందువు. ప్రేమతో అందరినీ ఒక్కటిగా కట్టి పడేసే శక్తి నువ్వే. నా కుటుంబ సభ్యులను నీ సొంత వారిలా అంగీకరించి, ప్రతి సందర్భంలో వారికి అండగా నిలిచి, నా తల్లిదండ్రులకు నిజమైన కూతురిగా మారావు. వారు కూడా నిన్ను అంతే ప్రేమతో ఆప్యాయంగా ఆదరించారు’ అని పేర్కొన్నారు.
అలానే తన విజయ రహస్యం ఏమిటని ఎవరైనా అడిగితే అది తన ప్రతిభ, తన కష్టం కాదని తన భార్య అని గర్వంగా చెబుతానని చిరంజీవి తెలిపారు. సురేఖ ప్రతి బాధ్యతను నిశ్శబ్దంగా, ధైర్యంగా భుజాన వేసుకుని ముందుకు సాగిందని, అందువల్లే తాను కెరీర్‌పై పూర్తి స్థాయిలో దృష్టి పెట్టగలిగానని చిరంజీవి పేర్కొనడం విశేషం. సురేఖ కేవలం తన భార్య మాత్రమే కాదని, తన బలం, ఆధారం, శాంతి అన్నీ ఆమే అని చిరంజీవి పేర్కొన్నారు. ‘ఈ రోజు నేను ఇలా ఉన్నానంటే అది నీవల్లే’ అంటూ సురేఖకు చిరంజీవి కితాబిచ్చారు.




# షూటింగ్ మొదలవ్వకముందే రికార్డులు..

## ఇన్‌స్టాగ్రామ్‌లో 1 మిలియన్ రీల్స్‌తో AA23 సరికొత్త చరిత్ర!

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మరియు స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ కాంబినేషన్‌లో వస్తున్న భారీ ప్రాజెక్ట్ చాూూ23. కేవలం ఒక చిన్న అనౌన్స్‌మెంట్ వీడియోతోనే సరికొత్త చరిత్రను సృష్టించింది ఈ కాంబో. అయితే సినిమా కోసం సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ ఒ23ుష్టవఎవ అనే పాటను కంపోజ్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఈ పాట ఇన్‌స్టాగ్రామ్‌లో అరుదైన రికార్డును అందుకుంది. ఈ పాటకి ఇన్‌స్టాలో 1 మిలియన్ కంటే ఎక్కువ రీల్స్ అందుకున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. దీంతో ఒక ఇండియన్ ఫిల్మ్ అనౌన్స్‌మెంట్ థీమ్ ూూ ఈ స్థాయిలో వైరల్ అవ్వడం ఇదే తొలిసారి అని ట్రేడ్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ అరుదైన ఘనత సాధించిన సందర్భంగా అల్లు అర్జున్, లోకేష్ కనగరాజ్ కలిసి దిగిన ఫోటో ప్రస్తుతం ఇంటర్నెట్‌లో తెగ చక్కర్లు కొడుతోంది.

మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ షూటింగ్ 2026లో ప్రారంభం కానుంది.




# నిర్మాతగా నిత్యా మీనన్ కొత్త ప్రయాణం..

## అఫీషియల్‌గా ప్రకటించిన పవన్ హీరోయిన్

ప్రముఖ నటి, జాతీయ అవార్డు గ్రహీత నిత్యా మీనన్ తన సినీ ప్రయాణంలో మరో కీలక మైలురాయిని చేరుకున్నారు. నటిగా ఇప్పటికే విభిన్న పాత్రలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఆమె, ఇప్పుడు నిర్మాతగా కొత్త అవతారం ఎత్తుతున్నారు. ‘కేయూరి ప్రొడక్షన్స్’ పేరుతో తన సొంత నిర్మాణ సంస్థను ప్రారంభిస్తున్నట్లు సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ఓ ప్రత్యేక వీడియోలో తన నిర్మాణ సంస్థ లక్ష్యాలు, దృక్పథం గురించి నిత్యా మీనన్ స్పష్టత ఇచ్చారు. కేవలం వాణిజ్య పరమైన సినిమాలకే పరిమితం కాకుండా, బలమైన కథా నేపథ్యం ఉన్న చిత్రాలు, లోతైన భావోద్వేగాలను కలిగించే పాత్రలు, సమాజంపై ప్రభావం చూపగల కథాంశాలకే తన బ్యానర్ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.
సినిమా అనేది కేవలం వినోదం మాత్రమే కాదని, అది ప్రేక్షకులతో ఒక భావోద్వేగ బంధాన్ని ఏర్పరచే శక్తి కలిగిన మాధ్యమమని ఆమె అభిప్రాయపడ్డారు. గత ఏడాది వరుసగా మూడు విభిన్న చిత్రాలతో ప్రేక్షకులను అలరించిన నిత్యా, ఇప్పుడు నిర్మాతగా కూడా తన ముద్ర వేయాలని సంకల్పించుకున్నారు. ప్రస్తుతం ఈ బ్యానర్ కింద ఎలాంటి ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటించకపోయినా, ముందుగా తనకు ఉన్న నటనా కమిట్‌మెంట్‌లను పూర్తి చేయాలనే ఉద్దేశంతో ఉన్నారు. నటిగా కొనసాగుతూనే, అభిరుచి గల నిర్మాతగా కూడా బాధ్యతలు నిర్వహించనున్నారు.విభిన్న కథలను ఎంచుకోవడంలో, ప్రయోగాత్మక పాత్రలను పోషించడంలో నిత్యా మీనన్‌కు ప్రత్యేక స్థానం ఉంది. ఇదే ధోరణిని నిర్మాతగా కూడా కొనసాగిస్తారని, కొత్త తరహా కథలను ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తారని చిత్ర పరిశ్రమ వర్గాలు విశ్వసిస్తున్నాయి. ఆమె ప్రారంభించిన ఈ కొత్త నిర్మాణ సంస్థ భవిష్యత్తులో కంటెంట్ ఆధారిత, నాణ్యమైన సినిమాలకు వేదికగా మారే అవకాశముందని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# అనుపమా పరమేశ్వరన్... క్రేజీ బర్త్ డే పోస్టర్...




సీనియర్ నటుడు నరేశ్ వీకే , అనుపమ పరమేశ్వరన్ , తరుణ్ భాస్కర్ , ‘రాజ్ వెడ్స్ రాంబాయి’ ఫేమ్ అఖిల్ ఉడ్డెమారి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా ‘క్రేజీ కళ్యాణం’ . ఈ చిత్రాన్ని యారో సినిమాస్ బ్యానర్ పై బూసమ్ జగన్ మోహన్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఆయనకు నిర్మాతగా ఇది రెండో సినిమా. ‘క్రేజీ కళ్యాణం’కు బద్రప్ప గాజుల దర్శకత్వం వహిస్తున్నారు. ఫిబ్రవరి 18 బ్యూటిఫుల్, టాలెంటెడ్ హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ బర్త్ డే సందర్భంగా ఆమెకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతూ ‘క్రేజీ కల్యాణం’ మేకర్స్ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు.‘క్రేజీ కళ్యాణం’ మూవీ పోస్టర్ లో పెళ్లి కూతురి దుస్తుల్లో సంతోషంగా డ్యాన్స్ చేస్తున్న అనుపమా పరమేశ్వరన్ స్టిల్ ఆకట్టుకుంటోంది. ఆమె ఈ చిత్రంలో కీర్తి అనే క్యారెక్టర్‌లో ప్రేక్షకులను అలరించనుంది. ‘పెళ్లి చుట్టూ సాగే ఆసక్తికరమైన కథతో కంప్లీట్ ఎంటర్ టైన్ మెంట్‌తో సాగే చిత్రమిదని,తెలంగాణలోని పలు గ్రామీణప్రాంతాల్లో ఈ సినిమా చిత్రీకరణ జరిపామని మేకర్స్ తెలిపారు.

# అలియా భట్‌కు.. అరుదైన ఘనత

బాలీవుడ్ నటి అలియా భట్ అరుదైన గౌరవాన్ని దక్కించుకున్నారు. ప్రతిష్టాత్మక మైన బ్రిటీష్ అకాడమీ ఆఫ్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఆర్ట్స్ (బాఫ్తా) 79వ ఎడిషన్ అవార్డుల కార్యక్రమంలో ప్రజంటర్‌గా వ్యవహరించనున్నారు.
ఈ కార్యక్రమంలో ఇతర హాలీవుడ్ నటులతో పాటు ఆమె కూడా విజేతలకు పురస్కారాలను అందించనున్నారు. మన దేశం నుంచి దీపిక పదుకొణే, ప్రియాంక చోప్రా తర్వాత ఈ ఘనత సాధించిన నటి అలియానే కావడం విశేషం. ఈనెల 22న లండన్‌లోని రాయల్ ఫెస్టివల్ హాల్లో ఈ వేడుక జరగనుంది.



# డయాబెటిస్ ఉన్నవారికి అద్భుతంగా పనిచేసే మూలికలు..



మారిన జీవనవిధానం, ఆహారపు అలవాట్ల కారణంగా తలెత్తే దీర్ఘకాలిక అనారోగ్య సమస్యల్లో డయాబెటిస్ కూడా ఒకటి. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అందరూ ఈ సమస్య బారిన పడుతున్నారు. డయాబెటిస్ బారిన పడితే జీవితాంతం మందులు మింగాల్సిందే. అంతేకాకుండా రక్తంలో చక్కెర స్థాయిలు అధికంగా ఉండడం వల్ల శరీరంలో ఇతర అవయవాల ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. కనుక డయాబెటిస్ ను ఎల్లప్పుడూ అదుపులో ఉంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కొన్ని రకాల మూలికలను వాడడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను సహజంగా అదుపులో ఉంచుకోవచ్చని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. వీటిని తీసుకోవడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగుపడడంతో పాటు తీపి తినాలన్న కోరిక కూడా తగ్గుతుందని వారు చెబుతున్నారు. అంతేకాకుండా ఈ మూలికలను తీసుకోవడం వల్ల అడాప్టోజెన్ ఒత్తిడి తగ్గడంతో పాటు జీవక్రియ కూడా మెరుగుపడుతుందని నిపుణులు చెబుతున్నారు. రక్తంలో చక్కెర స్థాయిలను సహజంగా అదుపులో ఉంచే మూలికలు ఏమిటో.. ఇప్పుడు తెలుసుకుందాం.బ్లడ్ షుగర్ మానిటర్స్

## మెంతులు, దాల్చిన చెక్క..

రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడంలో మెంతులు మనకు ఎంతో సహాయపడతాయి. వీటిలో కరిగే ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది చక్కెర శోషణను నెమ్మదిస్తుంది. మెంతులను తీసుకోవడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీతో పాటు ఫాస్టింగ్ గ్లూకోజ్ స్థాయిలు, శరీర జీవక్రియ కూడా మెరుగుపడుతుంది. క్రమం తప్పకుండా మెంతి నీటిని తీసుకోవడం, మెంతులను నానబెట్టి తీసుకోవడం, వంటల్లో మెంతులను వాడడం వల్ల టైప్ 2 డయాబెటిస్ అదుపులో ఉంటుంది. రోజూ అర టీ స్పూన్ దాల్చిన చెక్క పొడిని తీసుకోవడం వల్ల ఇన్సులిన్ సామర్థ్యం పెరుగుతుంది. భోజనం తరువాత వచ్చే గ్లూకోజ్ స్పైక్స్ తగ్గుతాయి. ఓట్ మీల్, స్మూతీ, మసాలా టీ వంటి వాటితో దాల్చినచెక్క పొడిని కలిపి తీసుకోవడం వల్ల రుచిగా ఉండడంతో పాటు రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. అయితే దాల్చిన చెక్క ప్రతికూల ప్రభావాలను కూడా చూపిస్తుంది కనుక దీనిని తక్కువ మోతాదులో తీసుకోవడం చాలా అవసరం.

## పొడపత్రి, కాకరకాయ..

అలాగే మధునాశిని అని పిలువబడే మూలికను తీసుకోవడం వల్ల తీపి తినాలనే కోరిక తగ్గుతుంది. దీనిని పొడపత్రి అని కూడా పిలుస్తారు. ఈ మొక్క ఆకులను నమలడం లేదా టీ లో వేసి తీసుకోవడం వల్ల చక్కెర శోషణ తగ్గుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో కాకరకాయ కూడా మనకు సహాయపడుతుంది. పరగడుపున కాకరకాయ జ్యూస్ తాగడం వల్ల డయాబెటిస్ అదుపులో ఉంటుంది. తులసి ఆకులను నేరుగా నమలడం లేదా కషాయం చేసి తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్తాయిలు సమతుల్యంగా ఉంటాయి. తులసి ఆకులను తీసుకోవడం వల్ల ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. కాలేయ పనితీరు మెరుగుపడుతుంది. కార్టిసాల్ స్థాయిలు కూడా అదుపులో ఉంటాయి. అలోవెరా జ్యూస్ ను తాగడం వల్ల ఫాస్టింగ్ గ్లూకోజ్ స్థాయిలు తగ్గుతాయి. పేగుల ఆరోగ్యం మెరుగుపడుతుంది. జ్యూస్ మాత్రమే కాకుండా అలోవెరా సప్లిమెంట్స్ ను తీసుకోవడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది.

## జాగ్రత్తలు తప్పనిసరి..

మనుపసుపు అనే మూలిక కూడా రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించే శక్తివంతమైన బయోయాక్టివ్ సమ్మేళనాలను కలిగి ఉంటుంది. దీనిని దారుహరిద్ర అని కూడా పిలుస్తారు. దీనిని తీసుకోవడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగుపడుతుంది. వేపను తీసుకోవడం వల్ల కూడా రక్తంలో చక్కెర స్థాయిలు సహజంగా తగ్గుతాయి. వేపను తీసుకోవడం వల్ల ఇన్సులిన్ గ్రాహక శక్తి పెరుగుతుంది. ఈ విధమైన మూలికలను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అయితే ఈ మూలికలను తీసుకునే విషయంలో జాగ్రత్త అవసరమని నిపుణులు తెలియజేస్తున్నారు. ఈ మూలికలను తీసుకోవడం నెమ్మదిగా ప్రారంభించాలి. మొదటగా ఒక్క మూలికను మాత్రమే తీసుకోవాలి. మన సౌలభ్యాన్ని దృష్టిలో పెట్టుకుని తాజాగా, పొడిగా లేదా టీ రూపంలో తీసుకోవాలి. వేప, కాకర వంటి వాటిని పరగడుపున తీసుకోవడం వల్ల మంచి ఫలితాలను చూడవచ్చు. డయాబెటిస్ కు ముందు నుండే మందులు వాడే వారు ఈ మూలికలను తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది. సమతుల్య ఆహారాన్ని తీసుకుంటూ, రోజూ వ్యాయామం చేస్తూ ఈ మూలికలను తీసుకోవడం వల్ల మరిన్ని మంచి ఫలితాలను చూడవచ్చు.

# వెల్లుల్లి రెబ్బలను ఇలా తయారు చేసి తాగండి



వెల్లుల్లిపాయలను మనం రోజూ వంటల్లో వేస్తుంటాం. వీటి వల్ల వంటకాలకు చక్కని రుచి, వాసన వస్తాయి. వెల్లుల్లి వంటకాలకు రుచిని అందించడమే కాదు, మనకు ఆరోగ్య ప్రయోజనాలను కూడా ఇస్తుంది. అందుకనే రోజూ ఉదయం 2 పచ్చి వెల్లుల్లి రెబ్బలను తినాలని చెబుతుంటారు. అయితే వెల్లుల్లి ఘాటుగా ఉంటుంది కనుక దాన్ని తినడం చాలా మందికి కష్టంగా ఉంటుంది. కానీ వెల్లుల్లి రెబ్బలను నీటిలో వేసి మరిగించి డికాషన్‌లా తయారు చేసి తాగవచ్చు. ఇందులోనే అవసరం అనుకుంటే రుచి కోసం కాస్త తేనె కలిపి తాగవచ్చు. ఈ వెల్లుల్లి రెబ్బల టీని రోజుకు ఒక కప్పు మోతాదులో తాగాలి. దీన్ని తాగడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. మనకు కలిగే పలు వ్యాధులను నయం చేయడంలో వెల్లుల్లి ఎంతగానో పనిచేస్తుంది.

# సపోటా పండ్లలో అనేక పోషకాలు



ఆరోగ్యంగా ఉండాలంటే పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలని వైద్యులు చెబుతుంటారు. అందులో భాగంగానే మనకు ఏడాది పొడవునా లభించే పండ్లతోపాటు సీజన్లను బట్టి లభించే పండ్లు కూడా మార్కెట్‌లో అందుబాటులో ఉంటాయి. అయితే కొన్ని రకాల పండ్లను చాలా మంది తినేందుకు అంతగా ఇష్టపడరు. అలాంటి పండ్లలో సపోటా పండ్లు కూడా ఒకటి. ఇవి తియ్యగా ఉన్నప్పటికీ చాలా మంది వీటిని తినరు. కానీ సపోటా పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు. సపోటా పండ్లలో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. 100 గ్రాముల సపోటా పండ్లను తింటే సుమారుగా 140 క్యాలరీల శక్తి లభిస్తుంది. పిండి పదార్థాలు 34 గ్రాములు, చక్కెరలు 15 గ్రాములు, ఫైబర్ 9 గ్రాములు, ప్రోటీన్లు 1 గ్రాము, కొవ్వులు 2 గ్రాములు లభిస్తాయి.

# మన వంటల్లో చింతకాయలను ఉపయోగిస్తే ఎక్కువ మేలు

చింత పండను మనం వంటల్లో ఉపయోగిస్తూనే ఉంటాం. పప్పు, చారు, సాంబార్ వంటి వంటలతోపాటు పులిహోర, స్వీట్లు, పులుసు వంటి వంటల్లోనూ చింత పండును వేస్తుంటారు. ఇది చాలా పుల్లగా ఉంటుంది కనుక వంటల్లో వేసి పులుపు కోసం ఉపయోగిస్తుంటారు. చింత పండును వేస్తే వంటలకు చక్కని రుచి వస్తుంది. అయితే మీకు తెలుసా..? చింత పండు కన్నా చింత కాయల్లోనే అధిక ఔషధ గుణాలు ఉంటాయని ఆయుర్వేదం చెబుతోంది. మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు చింతకాయల్లో ఉంటాయి. చింతపండు కన్నా చింతకాయలను ఉపయోగిస్తేనే ఎక్కువ మేలు జరుగుతుందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. చింత కాయలను నేరుగా తినలేరు. కానీ వీటిని వంటల్లో ఉపయోగించవచ్చు. వీటితో పచ్చడి, సూప్. కూరలు, పులిహోర వంటివి చేసి తినవచ్చు. దీంతో పలు ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.

**అధికంగా విటమిన్ సి..**

చింతపండులో కన్నా చింతకాయల్లోనే విటమిన్ సి అధిక మొత్తంలో ఉంటుంది. అందువల్ల చింత పండు కాస్త తియ్యగా ఉన్నట్లు అనిపిస్తుంది. కానీ కాయ మాత్రం చాలా పుల్లగా ఉంటుంది. అందుకు అందులో ఉండే విటమిన్ సి నే కారణం అని చెప్పవచ్చు. విటమిన్ సి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తుంది. చర్మం ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. మనం తిన్న ఆహారంలో ఉండే ఐరన్‌ను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. దీంతో రక్తం తయారవుతుంది. రక్తహీనత తగ్గుతుంది. మహిళలకు చింతకాయలు ఎంతగానో మేలు చేస్తాయి. అందుకనే గర్భంతో ఉన్న మహిళలను చింతకాయలు తినాలని చెబుతుంటారు. వారికి కూడా
ఆ సమయంలో పుల్లగా ఏమైనా తినాలని అనిపిస్తుంది. అందువల్ల
ఆ సమయంలో చింతకాయలను తింటే మేలు జరుగుతుంది.

**మలబద్దకానికి చెక్..**

చింతకాయలను తింటే ఫైబర్ అధికంగా లభిస్తుంది. చింత పండులో ఇది తక్కువగా ఉంటుంది. చింతకాయలను తింటే పేగుల్లో మలం సులభంగా కదులుతుంది. దీంతో మలబద్దకం తగ్గిపోతుంది. చింతకాయల్లో కార్మినేటివ్ గుణాలు ఉంటాయి. ఇవి గ్యాస్, పొట్ట ఉబ్బరాన్ని తగ్గిస్తాయి. చింతకాయలు సహజసిద్ధమైన లాక్సేటివ్‌గా కూడా పనిచేస్తాయి. ఎంతటి తీవ్ర మలబద్దకాన్ని అయినా సరే తగ్గిస్తాయి. ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తాయి. చింతకాయల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా చింత పండు కన్నా ఆకుపచ్చ రంగులో ఉండే కాయల్లోనే అధికంగా యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. కాయ పండుగా మారే కొద్దీ అందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్ల శాతం తగ్గుతుంది. చింతకాయల్లో ఉండే ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ సమ్మేళనాలు యాంటీ ఆక్సిడెంట్ల మాదిరిగా పనిచేస్తాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి తగ్గేలా చేస్తాయి. దీంతో గుండె పోటు, క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

**వాపులు, నొప్పులకు..**

చింతకాయల్లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు కూడా ఉంటాయి. ఇవి శరీరంలోని వాపులను తగ్గిస్తాయి. నొప్పుల నుంచి ఉపశమనం లభించేలా చేస్తాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. చింతకాయల్లో ఉండే సమ్మేళనాలు షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయని సైంటిస్టుల అధ్యయనాల్లో తేలింది. ఈ కాయల్లో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు షుగర్‌ను నియంత్రిస్తాయి. అందువల్ల డయాబెటిస్
ఉన్నవారికి మేలు జరుగుతుంది. ఈ కాయల్లో యాంటీ మైక్రోబియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. అందువల్ల వీటిని తింటే ఇన్ఫెక్షన్లు తగ్గిపోతాయి. చింతకాయల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు లివర్‌ను సంరక్షిస్తాయి. ఈ కాయల్లో ప్రొ సయనైడిన్స్ అధికంగా ఉంటాయి. ఇవి లివర్‌లో ఉండే వ్యర్థాలను బయటకు పంపి లివర్‌ను క్లీన్ చేస్తాయి. దీంతో లివర్ పనితీరు మెరుగుపడుతుంది. ఇలా చింతకాయలను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. అయితే కొందరికి ఈ కాయలను తింటే గ్యాస్ సమస్య రావచ్చు. అలాంటి వారు చింతకాయలకు దూరంగా ఉండాలి.

# కలిపి తీసుకుంటే కష్టమే!



మాంసాహారం, పాలు ఒకేసారి తీసుకోవద్దని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. ఆయుర్వేదం ప్రకారం మాంసాహారం-పాలను 'విరుద్ధ ఆహారం'గా పిలుస్తారట. అందుకే, ఈ రెండిటినీ కలిపి తీసుకుంటే లేనిపోని ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉన్నదని హెచ్చరిస్తున్నారు. ఇందుకు కారణాలు చెబుతూ.. మాంసం వేడిచేసే గుణాన్ని కలిగి ఉంటుంది. పాలు చలువ చేస్తాయి. కాబట్టి, ఈ రెండూ కలిపి తీసుకున్నప్పుడు జీర్ణ ప్రక్రియలో అసమతుల్యత ఏర్పడుతుందని హెచ్చరిస్తున్నారు. అంతేకాకుండా.. పాలు, మాంసంలో ప్రొటీన్స్, పోషకాలు రెండూ అధిక మొత్తంలో ఉంటాయి. కాబట్టి, ఈ రెండిటినీ కలిపి తీసుకోవడం వల్ల.. జీర్ణక్రియపై ప్రతికూల ప్రభావం చూపుతుందట. కడుపు ఉబ్బరం, అజీర్ణం, కడుపు నొప్పి, వికారం లాంటి సమస్యలు ఎదురవుతాయని అంటున్నారు. కొందరిలో గుండెల్లో మంట కూడా వస్తుందట. కాబట్టి, మాంసాహారం తిన్న తర్వాత కనీసం 2 నుంచి 3 గంటల విరామం ఇచ్చిన తర్వాతే పాలు తాగడం మంచిదని సలహా ఇస్తున్నారు. ఇక చేపలు తిన్న తర్వాత పాలు తాగితే.. తీవ్రమైన అలర్జీలు వచ్చే అవకాశం ఉందని అంటున్నారు.

# ఓట్స్ ను రోజూ తింటే కలిగే అద్భుతమైన లాభాలు ఇవే.. మిస్ చేసుకోకుండా తినండి..!

మన ఆరోగ్యానికి మేలు చేసే తృణ ధాన్యాలల్లో ఓట్స్ కూడా ఒకటి. వీటిలో బీటా గ్లూకాన్ అని పిలువబడే కరిగే ఫైబర్ తో పాటు అవెనాంత్రామైడ్స్ అని పిలువబడే యాంటీ ఆక్సిడెంట్లు కూడా అధికంగా ఉంటాయి. ఓట్స్ ను తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో, షుగర్ ను అదుపులో ఉంచడంలో, బరువును తగ్గించడంలో, జీర్ణశక్తిని మెరుగుపరచడంలో ఇలా అనేక రకాలుగా ఓట్స్ మనకు సహాయపడతాయి. వీటిని తరచూ ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఓట్స్ ను ఆహారంగా తీసుకోవడం వల్ల మనకు కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

## కొలెస్ట్రాల్ తగ్గేందుకు..

ఓట్స్ ను తీసుకోవడం వల్ల వీటిలో ఉండే ఫైబర్ పేగుల్లో ఉండే కొలెస్ట్రాల్ ను బంధిస్తుంది. తద్వారా శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. వీటిని తరచూ తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ దాదాపు 5 నుండి 10 శాతం వరకు తగ్గుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఓట్స్ ను తీసుకోవడం వల్ల కార్బొహైడ్రేట్స్ రక్తంలోకి నెమ్మదిగా ప్రవేశిస్తాయి. దీంతో రక్తంలో చక్కెర స్థాయిలు వెంటనే పెరగకుండా ఉంటాయి. టైప్ 2 డయాబెటిస్ తో బాధపడే వారు ఓట్స్ ను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిల్లో హెచ్చు తగ్గులు రాకుండా ఉంటాయి. అలాగే ఓట్స్ ను ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల దీనిలో ఉండే ఫైబర్ ధమనుల ఆరోగ్యానికి మద్దతును ఇస్తుంది. దీంతో సిస్టోలిక్ బిపి అదుపులో ఉంటుంది. ఓట్స్ ను 8 వారాల పాటు తీసుకోవడం వల్ల



సిస్టోలిక్ బీపీ 2 నుండి 3 ఎమ్ఎమ్ హెచ్‌జి వరకు తగ్గుతుందని వైద్యులు చెబుతున్నారు.

## బరువు తగ్గాలంటే..

అధిక రక్తపోటుతో బాధపడే వారు ఓట్స్ ను రోజూ తీసుకోవడం వల్ల మంచి ఫలితాలను చూడవచ్చు. ఓట్స్ లో ఫైబర్ అధికంగా ఉంటుంది కనుక వీటిని తీసుకోవడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. ఆకలి త్వరగా వేయకుండా ఉంటుంది. దీంతో మనం క్యాలరీలను తక్కువగా తీసుకుంటాం. తద్వారా శరీర బరువు అదుపులో ఉంటుంది. ఓట్స్ ను తీసుకోవడం వల్ల పేగులో మంచి బ్యాక్టీరియా శాతం పెరుగుతుంది. మలబద్దకం సమస్య తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఓట్స్ లో మెగ్నిషియం, ఐరన్, ఫాస్ఫరస్, జింక్ వంటి పోషకాలు ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల శరీర రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఎముకల ఆరోగ్యం మెరుగుపడుతుంది. శరీరానికి కావల్సిన శక్తి లభిస్తుంది. ఇలా అనేక రకాలుగా ఓట్స్ మన ఆరోగ్యానికి మేలు చేస్తాయని వీటిని తీసుకోవడం వల్ల మనం అనారోగ్య సమస్యల బారిన పడే అవకాశాలు తక్కువగా ఉంటాయని వైద్యులు తెలియజేస్తున్నారు.విటమిన్ సప్లిమెంట్లు

# షుగర్, అధిక బరువు సమస్యలతో బాధపడుతున్నారా..? అయితే ఫైబర్ అధికంగా ఉండే ఈ ఆహారాలను తీసుకోండి..!

డయాబెటిస్ తో బాధపడే వారు ఆహార విషయంలో జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. వారు తీసుకునే ఆహారం రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచేలా, శరీరానికి శక్తిని, పోషకాలను అందించేదిగా ఉండాలి. రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉండాలంటే ఎక్కువగా ఫైబర్ ఉండే ఆహరాలను తీసుకోవాలి. ఫైబర్ ఉండే ఆహారాలను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచవచ్చు. ప్రాసెస్ చేసిన ఆహారాల లాగా కాకుండా ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరగకుండా అడ్డుకుంటుంది. గ్లూకోజ్ శోషణ నెమ్మదించేలా చేస్తుంది. ఇక ఫైబర్ లో కూడా కరిగే ఫైబర్, కరగని ఫైబర్ రెండు రకాలు ఉన్నాయి. డయాబెటిస్ ఉన్న వారు రోజుకు 22 నుండి 35 గ్రాముల ఫైబర్ ను తీసుకోవాలని వైద్యులు చెబుతున్నారు. ఫైబర్ ను తీసుకోవడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగుపడుతుంది, శరీర బరువు కూడా అదుపులో ఉంటుంది. డయాబెటిస్ ఉన్నవారు తీసుకోదగిన ఫైబర్ అధికంగా ఉండే ఆహారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

## అవకాడో, బెర్రీ పండ్లు..

డయాబెటిస్ తో బాధపడే వారు అవకాడోను తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. దాదాపు 100గ్రాముల అవకాడోలో 6.7 గ్రాముల ఫైబర్ ఉంటుంది. ఫైబర్ తో పాటు అవకాడోలో ఆరోగ్యకరమైన మోనోశాచురేటెడ్ కొవ్వులు కూడా ఉంటాయి. ఈ కొవ్వులు ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచడంలో, గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో ఎంతో సహాయపడతాయి. మధుమేహంతో బాధపడే వారికి అవకాడో ఒక మంచి పండు అని చెప్పవచ్చు. స్ట్రాబెర్రీ, బ్లూబెర్రీ వంటి పండ్లల్లో చక్కెరలు తక్కువగా ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. 100గ్రాముల రాస్ప్‌బెర్రీల్లో 6.5 గ్రాముల ఫైబర్ ఉంటుంది. వీటిని



తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరగడంతో పాటు రక్తంలో చక్కెర స్థాయిలు కూడా అదుపులో ఉంటాయి. అదేవిధంగా పియర్స్ ను తీసుకోవడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. వీటిని తొక్కతో తీసుకోవడం వల్ల మనం మరిన్ని ప్రయోజనాలను పొందవచ్చు. మధ్యస్థంగా ఉండే ఒక పియర్ పండును తినడం వల్ల దాదాపు 6 గ్రాముల ఫైబర్ లభిస్తుంది. మధుమేహ నిర్వహణకు ఈ పండు ఎంతో సహాయపడుతుందని వైద్యులు చెబుతున్నారు.

## బ్రోకలీ, పచ్చి బఠానీలు..

ఇక డయాబెటిస్ తో బాధపడే వారు బ్రోకలీని కూడా తీసుకోవచ్చు. ఒక కప్పు బ్రోకలీలో 2.2 గ్రాముల ఫైబర్ ఉంటుంది. దీనిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు కూడా అధికంగా ఉంటాయి. క్యాలరీలు తక్కువగా ఉంటాయి. కనుక బ్రోకలీని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటాయి, శరీరానికి కావల్సిన పోషకాలు లభిస్తాయి. పచ్చిబఠాణీల్లో కూడా ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఒక కప్పు పచ్చిబఠాణీలలో దాదాపు 8.8 గ్రాముల ఫైబర్ ఉంటుంది. కనుక భోజనంలో వీటిని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా ఉంటాయి. అదే విధంగా డయాబెటిస్ ఉన్న వారు ఓట్స్ ను, బార్లీని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. వీటిలో కరిగే ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది గ్లూకోజ్ శోషణను, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఒక కప్పు ఉడికించిన బార్లీలో 6 గ్రాములు, అరకప్పు ఓట్స్ లో 4 గ్రాముల ఫైబర్ ఉంటుంది. డయాబెటిస్ తో బాధపడే వారు ఈ ఆహారాలను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరగకుండా ఉంటాయి. చక్కెర స్థాయిలల్లో వచ్చే హెచ్చుతగ్గులు రాకుండా నివారించవచ్చు. ఈ ఆహారాలను తీసుకోవడం వల్ల శరీరానికి కావల్సిన పోషకాలు లభిస్తాయి. జీర్ణవ్యవస్థ ఆరోగ్యంతో పాటు మొత్తం శరీర ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని వైద్యులు తెలియజేస్తున్నారు.

# చిలగడదుంపలను ఇలా తింటున్నారా..? అయితే షుగర్ లెవల్స్ పెరుగుతాయి జాగ్రత్త..!

మన ఆరోగ్యానికి మేలు చేసే దుంప జాతి ఆహారాల్లో చిలగడదుంపలు కూడా ఒకటి. ఇవి మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇవి సహజంగానే తీపి రుచిని కలిగి ఉంటాయి. వీటిలో విటమిన్ ఎ, విటమిన్ సి, మాంగనీస్ వంటి పోషకాలతో పాటు ఫైబర్ కూడా అధికంగా ఉంటుంది. చిలగడదుంపలను తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. జీర్ణ సమస్యలు తగ్గుతాయి. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే అవకాశం కూడా తక్కువగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. వీటిని కాల్చుకుని, వేయించి, ఉడికించి అనేక రకాలుగా ఆహారంగా తీసుకుంటూ ఉంటారు. అయితే వీటిని వండే విధానమే రక్తంలో చక్కెర స్థాయిలను ప్రభావితం చేస్తుందని నిపుణులు తెలియజేస్తున్నారు. వాటిని ఎక్కువగా ప్రాసెసింగ్ చేయడంతో పాటు కొన్ని వంట పద్ధతుల కారణంగా చిలగడదుంపల గ్లైసెమిక్ ఇండెక్స్ పెరుగుతుందని అలాంటి సమయంలో వాటిని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయని నిపుణులు సూచిస్తున్నారు.

## వేయిస్తే చక్కెరతో సమానం..

చిలగడదుంపను వండే విధానం గ్లైసెమిక్ ఇండెక్స్ ను ఏవిధంగా ప్రభావితం చేస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం. చిలగడదుంపను కాల్చి వంట చేస్తూ ఉంటారు. తొక్క తీసి కాల్చడం వల్ల దీని గ్లైసెమిక్ ఇండెక్స్ 94 వరకు చేరుకుంటుంది. తద్వారా ఇవి అధిక గ్లైసెమిక్ ఇండెక్స్ ఆహారాల్లో చేరిపోతాయి. కాల్చిన చిలగడదుంపలతో పాటు తెల్లబియ్యం, బంగాళాదుంపలు వంటి వాటిని కలిపి తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు మరింత పెరుగుతాయి. కాల్చిన చిలగడదుంపలు ఆరోగ్యానికి మేలు చేసేవే అయినప్పటికీ షుగర్ వ్యాధి గ్రస్తులు వీటిని కాల్చి తీసుకోకపోవడమే మంచిది. అలాగే చిలగడదుంపలను వేయించడం కూడా మంచిది కాదు. వేయించడం వల్ల వాటిలో ఉండే స్టార్చ్ నిర్మాణం మారుతుంది. వేయించడం వల్ల ఇవి చక్కెరతో సమానంగా మారిపోతాయి. అంతేకాకుండా వేయించడం



వల్ల నూనె కారణంగా వచ్చే అధిక క్యాలరీలు కూడా శరీరంలోకి వెళ్తాయి. దీంతో ఆరోగ్యప్రయోజనాలు తగ్గుతాయి. రక్తంలో చక్కెర, బరువు పెరిగే అంశాలను దృష్టిలో ఉంచుకుని వీటిని వేయించి తీసుకోకపోవడమే మంచిది.

## ఉడికించి తినడం మంచిది..

చిలగడదుంపలను ఉడికించి తీసుకోవడం అన్నింటి కంటే మంచి పద్దతని నిపుణులు చెబుతున్నారు. ఉడికించడం వల్ల చిలగడదుంపలు సాధారణం నుండి మధ్యస్థ గ్లైసెమిక్ సూచికలోకి వస్తాయి. ఇవి గ్లూకోజ్ స్థాయిలను కూడా ఎక్కువగా ప్రభావితం చేయవు. ఎక్కువ సమయం ఉడికించడం వల్ల వాటి స్టార్చ్ నిర్మాణంలో మార్పులు వస్తాయి. అలాగే ఉడికించడం వల్ల ఇవి నెమ్మదిగా జీర్ణమవుతాయి. రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. కనుక షుగర్ వ్యాధి గ్రస్తులతో పాటు ఇతరులు కూడా వీటిని ఉడికించి తీసుకోవడమే మంచిదని నిపుణులు చెబుతున్నారు.
అలాగే వీటిని బేక్ చేసి కూడా తీసుకోవచ్చు. బేక్ చేయడం వల్ల ఇవి మధ్యస్థ గ్లైసెమిక్ సూచికలోకి వస్తాయి. వీటిని ఫైబర్ అధికంగా ఉండే కూరగాయలు లేదా ప్రోటీన్ తో కలిపి తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరగకుండా ఉంటాయి. చిలగడదుంపలు ఆరోగ్యానికి మేలు చేసేవే అయినప్పటికి వీటిని వండే విధానంలో వచ్చే తేడాల వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయని వైద్యులు చెబుతున్నారు. చిలగడదుంపలను కాల్చి, వేయించి తీసుకోవడానికి బదులుగా ఉడికించి, బేక్ చేసి తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి మరింత మేలు కలుగుతుందని వారు సూచిస్తున్నారు.

# సీఎం రేవంత్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు జారీ చేసిన జీవో అమలుకు ఎమ్మెల్యేలు చొరవ తీసుకోండి

## జీవితాంతం ఆ బాధితులు కాంగ్రెస్ పార్టీకి రుణపడి వుంటారు చూసుకోండి

## "నేటిధాత్రి" వార్తకు సిపిఐ ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు స్పందించారు


## కూనమనేనికి ఉన్న బాధ్యత మిగతా ఎమ్మెల్యేలకు లేదా!








# ఎమ్మెల్యేలకు చిట్ బాధితుల గోడు పట్టదా!








- వరంగల్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కొంత చొరవ తీసుకున్నారు.
- నేటిధాత్రి వార్తకు సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు స్పందించారు.
- కొత్తగూడెం లో ఉన్న చిట్ ఫండ్ బాధితుల పక్షాన నిలిచారు.
- ప్రభుత్వానికి ఉత్తరం రాశారు.. తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.



- కొంత మంది ఎమ్మెల్యేలు చొరవ తీసుకున్నారు.
- హరీష్ రావు బాధితుల పక్షాన నిలిచి సొమ్ములిప్పించారు.
- చిట్ బాధితుల ముందు కంపెనీల యాజమాన్యాలను నిలబెట్టారు.
- బాధితులకు దగ్గరుండి న్యాయం జరిపించారు.

- కళ్ళముందు కష్టాలు పడుతున్న బాధితులు కనిపించడం లేదా!
- ఎమ్మెల్యేల చుట్టూ బాధితులు తిరుగుతున్నా ఎమ్మెల్యేలకు తీరిక లేదా?
- బాధితులకు న్యాయం చేయాలన్న ఉద్దేశ్యం లేదా?
- ముగ్గురు ఎమ్మెల్యేలు తీసుకున్న చొరవ మిగతా ఎమ్మెల్యే లు తీసుకోరా.
- చిట్టీలు కట్టి చితికి పోయారు!
- చిట్ కంపెనీలు బాధితులకు చితి పెర్చుతున్నారు!
- కార్యాలయాల ముందు నిప్పంటిచుకుంటున్న కనికరించడం లేదు.





**హైదరాబాద్, నేటిధాత్రి:**

చిట్ కంపనీల మోసాలు, బాదితులు పడుతున్న కష్టాలు, చిట్టి కట్టిన పాపానికి చితికిపోతున్న జీవితాలు తెలంగా ణలో ఎమ్మెల్యేలకు కనిపించడం లేదా? బాధితులు ఎమ్మెల్యేల వద్దకు వచ్చి గోడు వెళ్లబోసుకుంటున్నా కనికరించాలనిపించడ ంలేదా? వారికి న్యాయం చేయాలనిపించడం లేదా? వారి గోడు తీర్చే తీరిక ఎమ్మెల్యేలకు లేకుండాపోయిందా? గడచిన పదేళ్ల కాలంలో నాటి ఎమ్మెల్యేల నుంచి నేటి ఎమ్మెల్యేల దాకా బాదితులు కాళ్లరిగేలా తిరుగుతున్నారు. ఎమ్మెల్యేల కాళ్లా వేళ్లా పడుతున్నారు. అయినా ఎమ్మెల్యేలకు మనసు కరగడం లేదు? బాధితుల పక్షాన నిలిచే సమయం చాలడం లేదు? నిజం చెప్పాలంటే ఎమ్మెల్యేలు తల్చుకుంటే బాదితులకు సొమ్ములు అణాపైసాలతో సహా ఇప్పించొచ్చు. అలా నిరూపించిన ఎమ్మెల్యేలు కూడా వున్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్‌రావు వద్దకు బాదితులు వెళ్తే ఆ సమస్యను నాన్చలేదు. జాప్యం చేయలేదు. చూద్దాం..చేద్దామని దాటేయలేదు. బాదితుల ఆయనకు పిర్యాదు చేసిన వెంటనే సమస్యలు తెలుసుకున్నారు. చిట్ కంపనీల మోసాలు తెలుసుకున్నారు. బాధితుల కష్టాలు విన్నారు. బాధితులకు ముందుకు చిట్ కంపనీ యాజమాన్యాలను పిలిపించారు. వారం, పది రోజుల గడువు మాత్రమే ఇచ్చిన నెల రోజుల్లో దాదాపు బాదితులందరి బకాయిలు వసూలు చేయించి ఇప్పించారు. ప్రజల పక్షాన నిలబడం అంటే ఇది. ప్రజలకు న్యాయం చేయడం అంటే ఇది. అలాగే వరంగల్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి వద్దకు కొన్నేళ్లుగా బాధితులు తిరుగుతూ వున్నారు. ఆయన గత ఎన్నికల్లో ఎమ్మెల్యే అయ్యారు. బాదితులకు న్యాయం చేయాలనుకున్నారు. చేస్తున్నారు. నిజం చెప్పాలంటే నాయిని రాజేందర్‌రెడ్డి గతంలోనే ఎమ్మెల్యే అయితే కూడా బాదితులకు ఐదారేళ్ల ముందే న్యాయం జరిగేదేమో? అంతలా బాధితుల కన్నీళ్లు తుడుస్తున్నారు. ఎన్నికల ముందు ఇదే చిట్ కంపనీలు నాయిని ఓడించే ప్రయత్నం చేశారు. ఎమ్మెల్యే నాయినికి వ్యతిరేకంగా ప్రచారం కూడా చేశారు. ఎందుకంటే నాయిని రాజేందర్ రెడ్డి గెలిస్తే బాదితుల పక్షాన నిలుచుంటాడని తెలుసు. అందుకే నాయినిని గెలవకుండా చిట్ కంపనీలు కుట్రలు కూడా చేశాయి. బాధితులు చేసుకున్న పుణ్యం కొద్ది నాయిని రాజేందర్ రెడ్డి గెలిచారు. బాధితులను న్యాయం చేయిస్తున్నారు. అందుకోసం. కృషి చేశారు. సిఎం. రేవంత్‌రెడ్డిని అనేకసార్లు కలిశారు. బాదితుల సమస్యలు వివరించారు. రేవంత్‌రెడ్డిని ఒప్పించారు. మంత్రి పొంగులేటి దృష్టికి బాదితుల గోడు తీసుకెళ్లారు. స్వయంగా గతంలోనూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కూడా బాదితుల గోడు విన్నారు. అప్పుడు అవకాశం వచ్చింది. సిఎం. రేవంత్‌రెడ్డితో మాట్లాడి, మంత్రి పొంగులేటి జీవో జారీ చేశారు. చిట్ బాదితులు తెలంగాణలో ఎక్కడ వున్నా వారికి న్యాయం జరిగేలా జీవో తెచ్చారు. అది నాయిని రాజేందర్‌రెడ్డి చొరవ వల్ల వచ్చింది. ఆ జీవోను వరంగల్ జిల్లాలో పకడ్బందీగా అమలు చేసేందుకు నాయిని రాజేందర్ రెడ్డి చొరవ తీసుకుంటున్నారు. ఇప్పటికే కొంత మంది బాదితులకు న్యాయం చేయించారు. ఆ వ్యవహారం కొంత కొలిక్కి వస్తోంది. అయితే ఇంకా అనేక కంపనీలు కూడా చిట్ ఖాతాదాలను ఇబ్బందులు పెట్టాయి. ఆ కంపనీల బాదితులకు న్యాయం జరిగేందుకు చొరవ తీసుకుంటున్నారు. చిట్ బాదితుల సమస్యలపై నేటి ధాత్రి కొన్ని సంవత్సరాలుగా అక్షర పోరాటం సాగిస్తూ వస్తోంది. అయినా గత ప్రభుత్వంలో ఎలాంటి చర్యలు చేపట్టలేదు. ఆప్పటి పాలకులు చిట్ భాదితులను పట్టించుకోలేదు. వారి గోడు వినిపించుకోలేదు. కాని ప్రజా ప్రభుత్వం రంగంలోకి దిగింది. ఇది మంచి పరిణామం. తాజాగా కూడా నేటిధాత్రి కొన్ని వరుస కథనాలు రాసింది. దానికి ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరాలు స్పందించారు. నేటిదాత్రి కథనాలను చూశారు. కొత్తగూడెంలో వున్న బాధితులు ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావును కలిసి గోడు వెల్లబోసుకున్నారు. వెంటనే ఆయన ప్రభుత్వానికి ఓ లేఖ రాశారు. చిట్ కంపనీల మోసాలను ఉటంకిస్తూ, బాదితుల సమస్యలు విన్నవిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి ఉత్తరం రాశారు. ఇలా ముగ్గురు ఎమ్మెల్యే స్పందించి బాదితుల పక్షాన నిలుచున్నారు. కాని తెలంగాణ వ్యాప్తంగా వున్న మిగత 116 మంది ఎమ్మెల్యేల కూడా చొరవ తీసుకుంటే బాధితులకు న్యాయం జరగుతుంది. అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వం చిట్ కంపనీల మోసాలపై సిట్( స్పెషల్ ఇన్వెస్టిగేష్ టీమ్) ను ఏర్పాటు చేస్తే త్వరగా బాదితులకు న్యాయం అందే అవకాశాలున్నాయి. జిల్లాల చిట్ రిజిస్ట్రార్లు, చిట్ కంపనీలు ఆడుతున్న నాటకాలన్నీ వెలుగులోకి వస్తాయి. ప్రజల పక్షాన నిలవాల్సిన చిట్ రిజిస్ట్రార్‌లు కొంత మంది చిట్ కంపనీలకు వంత పాడుతున్నాయి. చిట్ కంపనీలు చెప్పినట్లు ఆడుతున్నారు. కమీషన్లకు కక్కుర్తిపడిన కొంత డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్లు బాధితులకు మరింత అన్యాయం చేస్తున్నారు. వారి మూలంగా కూడా బాధితులు ఇంకా మోసపోతున్నారు. వరంగల్ లాంటి పెద్ద జిల్లాలో ఇన్‌చార్జి డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ మాత్రమే కొనసాగుతున్నారు. వరంగల్ జిల్లాకు చిట్ రిజిస్ట్రార్‌ను ఎందుకు వేయడంలేదో అధికారులందికీ తెలుసు. ఇవన్నీ వెలుగులోకి రావాలంటే స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్‌లను ఏర్పాటు చేస్తే అసలు భండారం అంతా బైట పడుతుంది. చిట్ కంపనీలకు సహకరిస్తూ, బాధితులను వంచన చేస్తున్న అధికారుల వివరాలు కూడా వెల్లడౌతాయి. వారు చిట్ కంపనీల నుంచి ఎంత తిన్నారో కూడా తేలిపోతుంది. బాధితులకు చెక్కులు జారీ చేయాల్సిన డిఆర్‌లు చిట్ కంపనీలు సూచించిన వారికే ఎందుకు చెక్‌లు జారీ చేస్తున్నారు? చిట్ కంపనీలు సూచిస్తున్న పేర్లు బాదితులా? కాదా? చిట్ కంపనీలకు చెందిన వ్యక్తులా? కాదా? అనే విషయాలన్నీ వెలుగులోకి వస్తాయి. అందువల్ల చిట్ కంపనీల బాగోతాలన్నీ బైటకు రావాలంటే ప్రభుత్వం సిట్ వేయాలని బాధితులు కోరుతున్నారు. ఎందుకంటే చిట్టిలు కట్టిన పాపానికి గత పదేళ్లుగా నరకం చూస్తున్నారు. రూపాయి, రూపాయి కష్టపడి సంపాంచిన సొమ్మును కంపనీల పాలు చేసి మోసపోయారు. బాదితుల క ష్టం దోచుకొని కంపనీల యాజమాన్యాలు విలాసాలు సాగిస్తున్నారు. చిట్టీలు కట్టిన పాపానికి ఖాతాదారుల కష్టాలు అనుభవిస్తున్నారు. ఎండనక, వాననక కష్టపడి సంపాదించిన సొమ్ము చిట్టీలు కడితే , ఇన్ని కష్టాలొస్తాయని వాళ్లు ఊహించలేదు. ఏజెంట్ల మాటలు నమ్మారు. మోసపోయారు. ఇప్పుడు వారిని ఆదుకోవాలంటే ఒకటే దిక్కు. ప్రభుత్వం జారీ చేసిన జీవో అమలు కావాలంటే ఎమ్మెల్యేలే కరక్టు. ఎందుకంటే వారి మాటలే వ్యవస్థలో చెల్లుబాటౌతాయి. ఇతర నాయకులు ఎంత చొరవ తీసుకున్నా బాధితులకు న్యాయం జరగదు. ప్రజా ప్రభుత్వంలో తమకు న్యాయం జరుగుతున్న నమ్మకం పెట్టుకున్న బాధితుల పక్షాన ఓ జీవో జారీ అయ్యింది. ప్రభుత్వ లక్ష్యం పేదలకు న్యాయం జరగడం. ఆ న్యాయం చేయడానికి పాలకపక్ష ఎమ్మెల్యేలు, ప్రతిపక్ష ఎమ్మెల్యేలంతా రంగంలోకి దిగాలి. ఒక్క కొత్తగూడం నియోజకవర్గంలోనే కొన్ని వేలమంది బాదితులున్నారంటే , తెలంగాణ వ్యాప్తంగా ఎన్ని లక్షల మంది బాదితులున్నారో అర్ధం చేసుకోవచ్చు. కొన్ని లక్షల కుటుంబాల బాధలు తీర్చడం కంటే గొప్ప పని మరేదీ వుండదు. తెలంగాణ వృప్తంగా సుమారు 10లక్షల మంది చిట్ కంపనీల బాదితులుంటారని ఒక అంచనా. ప్రభుత్వంతోపాటు, ఎమ్మెల్యేలు చొరవ తీసుకుంటే ఆ కుటుంబాలకు ఎంతో మేలు చేసిన వారౌతారు. జీవితాంతం వారు ఆ ఎమ్మెల్యేలను గుర్తుంచు కుంటారు. ఈ పదేళ్ల కాలంలో బాధితులు పడిన శ్రమ అంతా ఇంతా కాదు. చిట్టీలు కట్టి కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరిగిన వారున్నారు. చేస్తున్న పనులు మానుకొని కార్యాలయాల ముందు సాగిలపడిన వారున్నారు. చిట్టీలు కట్టి చితికిపోయిన వారు ఎంతో మంది వున్నారు. ఆఖరుకు కంపనీలే దగ్గరుండి బాదితులను చితికి పంపేలా వున్నారు. బాధితులు కొంత మంది వరంగల్‌లో కంపనీల మందు ఆహుతి అయ్యే ప్రయత్నాలు కూడా చేశారు. అయినా కంపనీలకు జాలి కలగలేదు. జనం సొమ్ము జనానికి ఇవ్వాలని అనుకోలేదు. పైగా కార్యాలయాల ముందుకు వచ్చిన బాదితుల మీద దౌర్జన్యాలు చేశారు. వారిని కొట్టి,తిట్టి కార్యాలయాల ముందు నుంచి గెంటేశారు. ఇలా అనేక అరాచకాలు చేసిన చిట్ కంపనీలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.




TQRCG

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999